



# ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం



# వార్త

శుక్రవారం 12, మే 2023 | 16 పేజీలు








2లో..

- ఉన్నతాధికారి పేరు చెప్పి భారీగా ముడుపుల వసూళ్ళు ..?
- వర్గపోరుతో రోడ్డున పడ్డ జీసీసీ పరువు
- నిత్యం సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న అవినీతి ఆరోపణలు
- తాజా, మాజీ డిఎంల అవినీతి భాగోతాలపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు
- ఆది నుండి నేటి వరకు జీసీసీ నిధులు దుర్వినియోగం ...?
- ఆధిపత్యపోరులో నలిగిపోతున్న సిబ్బంది
- భద్రాచలం జీసీసీ పెట్రోల్ బంక్ అడ్డుకున్నది ఎవరూ ..?
- అన్నీ తెలిసి చోద్యం చూస్తున్న ఏజెన్సీ ఉన్నతాధికారి
- జీసీసీ అధికారుల కన్నుసన్నల్లో జరిగిన కుంభకోణాలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ విచారణ...?

# వివాదాలకు నిలయం జీసీసీ

## డివిజన్ కార్యాలయం కేంద్రంగా అవినీతి ఆరోపణలు

**భద్రాచలం, ప్రభాతవార్త :** గిరిజనులకు ఆర్థికాభివృద్ధిని పెంపొందించడానికి ఉపాధి అవకాశాలను అందించేందుకు 2014లో తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత తెలంగాణ రాష్ట్ర గిరిజన సహకార సంస్థలు ఏర్పాటు చేయడం జరిగింది. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 1956లో ఆంధ్రప్రదేశ్ గిరిజన సహకార సంస్థ (జీసీసీ)గా ప్రారంభించడం జరిగింది. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావ అనంతరం గిరిజనుల అటవీ ఉత్పత్తులను దళారులు దోచుకోకుండా టీఎస్ జీసీసీ ద్వారా కొనుగోలు చేసి మద్దతు ధరను కల్పించుటకు గాను, అటవీ ఉత్పత్తులను పెంచుకోవడానికి, గిరిజనుల




## అకాల వర్షానికి నేలకొరిగిన భారీ వృక్షాలు

**దమ్మపేట రూరల్, ప్రభాతవార్త**

గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షాలకు సత్తుపల్లి నుండి అశ్వారావుపేట వెళ్లే ప్రధాన రహదారిపై భారీ వృక్షాలు నేలకొరిగాయి. దీంతో



2లో..



2లో..

## ముసలవ్వ మురిసింది..

-తిరిగి వచ్చిన ఆగిపోయిన పెన్షన్

-వార్త కథనానికి స్పందన




10లో..

## మధిర సీటు సీపీఎంకేనా...?

పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్న రాష్ట్ర నాయకత్వం...

# వివాదాలకు నిలయం జీసీసీ

(మొదటి పేజీ తరువాయి..)

వ్యవసాయాభివృద్ధిని సాధించడానికి గ్రామాల వారీగా సొసైటీలను ఏర్పాటు చేసి అనేక ప్రోత్సహకాలను కల్పిస్తూ సంస్థలో భాగస్వామ్యం చేస్తూ సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ద్వారా అనేక సేవలను అందిస్తున్నది. అటువంటి గిరిజనాభివృద్ధి కొరకు ఏర్పాటు చేసిన టీఎస్‌జీసీసీలో ఆది నుండి నేటి వరకు అనేక కుంభకోణాలు చోటుచేసుకున్నాయి. ముఖ్యంగా భద్రాచలం గిరిజన సహకార సంస్థ డివిజన్ కార్యాలయం కేంద్రంగా భద్రాచలం, పాల్వంచ, దమ్మపేట, మణుగూరు, ఇల్లందు బ్రాంచ్ కార్యాలయాలు పనిచేస్తున్నాయి. ఇట్టి బ్రాంచ్ కార్యాలయంల నుండి డివిజన్ కార్యాలయం వరకు ఇటీవల కాలంలో అనేక అవినీతి ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ సంస్థలో పనిచేస్తున్న క్రింది స్థాయి ఉద్యోగుల నుండి డివిజన్ కార్యాలయం వరకు ప్రతి ఆర్థిక పరమైన కార్యకలాపాల్లో భాగస్వాములుగా కలిగి ఉండి అనేక కుంభకోణాలకు పాల్పడుతున్నారనే ఆరోపణలపై అనేక పర్యాయాలు ఐటిడిఏ, జీసీసీ కేంద్ర కార్యాలయ ఉన్నతస్థాయి అధికారులు విచారణలు జరిపిన దాఖలాలు సైతం అనేకంగా ఉన్నాయి. కానీ కుంభకోణాలకు పాల్పడిన అధికారులపై నామమాత్రపు చర్యలే తప్ప నేటికి జరిగిన కుంభకోణాలకు సంబంధించిన నగదును రికవరీ చేయడంలో ఉదాసీనత కనపరుస్తూ సంస్థకు తీరని నష్టం తీసుకువస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-డివిజన్ కార్యాలయం కేంద్రంగా అవినీతి ఆరోపణలు**

భద్రాచలం గిరిజన సహకార సంస్థ డివిజన్ కార్యాలయంలో 2019వ సంవత్సరం నుండి 2022 అక్టోబర్ వరకు పనిచేసిన డివిజనల్ మేనేజర్ కుంజా వాణిని ఆకస్మికంగా హైద్రాబాద్ కేంద్ర కార్యాలయానికి బదిలీ చేస్తూ ఆ స్థానంలో నూతనంగా విజయ్‌కుమార్‌ను డివిజనల్ మేనేజర్‌గా నియమించడం జరిగింది. ఈ అధికారి బాధ్యతలు చేపట్టిన నాటి నుండి డివిజన్ పరిధిలో ఉన్న 5 బ్రాంచ్ కార్యాలయాల సిబ్బందితో సమన్వయం లేదని ఆరోపణలు ఉన్నాయి. ఈ అధికారికి ముందు పనిచేసిన డిఎం వాణి విధులు నిర్వహించిన సమయంలో జరిగిన అవకతవకలపై కూపీ లాగుతూ ఆమెకు అనుకూలంగా ఉన్న సిబ్బందిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని బహిరంగ ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ తరుణంలో సంస్థలోని సిబ్బంది రెండు వర్గాలుగా విడిపోయి ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకుంటూ జీసీసీ సంస్థ యొక్క పరువును రోడ్డుకు ఈడుస్తున్నారని సిబ్బంది వాపోతున్నారు. ప్రస్తుతం పనిచేస్తున్న డివిజన్ మేనేజర్ తన వ్యక్తిగత అవసరాలకు ఒక్కొక్క బ్రాంచ్ కార్యాలయాల నుండి భారీ స్థాయిలో ముడుపులు వసూలు చేసినట్లు ఆరోపిస్తూ తుడుం దెబ్బ రాష్ట్ర అధ్యక్షులు వట్టం ఉపేందర్ సాక్షాత్తు సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి గౌతమ్ పోట్రు ఐఏఎస్‌కు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేశారు. అంతేకాకుండా 2017 -2018 సంవత్సరంలో ఇదే కార్యాలయంలో డివిజనల్ మేనేజర్‌గా పనిచేసిన విజయ్‌కుమార్ అప్పట్లో అటవీ ఉత్పత్తుల కొనుగోళ్ళల్లో భారీ అవినీతికి పాల్పడ్డారని, ఏటూరునాగారం, ఊట్నూరు, అదిలాబాద్ తదితర ప్రదేశాలలో విధులు నిర్వహించిన కాలంలో అనేక అక్రమాలకు పాల్పడినట్లు ఆరోపిస్తూ పూర్తి స్థాయి విచారణ జరపాలని పీవోను కోరడం జరిగింది. ఇటువంటి ఆరోపణలతో లిఖిత పూర్వక ఫిర్యాదులు స్వీకరించిన పీవో ఎంత వరకు విచారణ చేపట్టి నిజనిజాలు తేలుస్తారోనని ఆదివాసీ సంఘాలు ఎదురుచూస్తున్నారు. అంతేకాకుండా గతంలో చేసిన డివిజనల్ మేనేజర్ కుంజా వాణి సమయంలో సరిగిన అవకతవకలపై కూడా చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని సంఘాలు ఆరోపిస్తున్నాయి.

**-ఆది నుండి నేటి వరకు జీసీసీ నిధులు దుర్వినియోగం ...?**

సమైఖ్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి నేటి తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావించిన తరువాత కూడా గిరిజన సహకార సంస్థలో నిధులు దుర్వినియోగం జరగడం పరిపాటిగా మారింది. ఈ సంస్థలో పనిచేసే పై స్థాయి అధికారుల నుండి కింది స్థాయి సిబ్బంది వరకు సంస్థ అభివృద్ధి కన్నా వ్యక్తిగత అభివృద్ధే ధ్యేయంగా అందిన కాడికి దోచుకోవడమే పనిగా పనిచేస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. భద్రాద్రికొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ కార్యాలయాలలో అటవీ ఉత్పత్తుల సేకరణ పూర్తిగా పనిపోయినది. కానీ భద్రాచలం డివిజన్ కార్యాలయం కేంద్రంగా పనిచేస్తున్నటువంటి ఎంఎఫ్‌పీ గోడౌన్‌కు వందలాది క్వింటాలు విప్పపువ్వు, ముష్టిగింజలు, చిల్లగింజలు వంటి ఉత్పత్తులు ఏ విధంగా వస్తున్నాయో నేటికి అంతుచిక్కని ప్రశ్న. లోతుగా వెళ్ళి పరిశీలిస్తే దీనిపై భద్రాచలం బ్రాంచ్ పరిధిలో మారాయిగూడెం, ఆర్లగూడెం వంటి ప్రదేశాల నుండి వందలాది క్వింటాల చిల్లగింజలు, విప్పపువ్వు, ముష్టి గింజలు కొనుగోలు చేస్తున్నట్లు రికార్డుల్లో చూపిస్తున్నారు. కానీ ఇది వాస్తవానికి బూటకం అని, దుమ్ముగూడెం, చర్ల మండలాలకు సరిహద్దు ప్రాంతంలో ఉన్న ఛత్తీస్‌ఘడ్ రాష్ట్ర భూభాగంలో సేకరించిన పదుల సంఖ్యలో అటవీ ఉత్పత్తులను తక్కువ ధరకు కొనుగోలు చేసి ఆర్లగూడెం, మారాయిగూడెం ప్రాంతాలలో మద్దతు ధరకు కొనుగోలు చేస్తున్నట్లు బిల్లులు సృష్టిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. 2017 సంవత్సరంలో సుమారు 5700 క్వింటాల విప్పపువ్వును రూ.1.14 కోట్లతో వెచ్చించి కొనుగోలు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారు. అదేవిధంగా 2020 -2021వ సంవత్సరంలో 223 క్వింటాల విప్పపువ్వును రూ.6.63లక్షలకు కొనుగోలు చేసినట్లు రికార్డులలో నమోదు చేశారు. కానీ ఇంతటి కొనుగోలు చేసిన సరుకును ఎప్పుడు .. ఎక్కడ .. ఎవరికి అమ్మినట్లు దాఖలాలు లేవు. టెండర్ ప్రకటన ద్వారా గుత్తేదారులకు పిలుపునిచ్చి అమ్మకాలు కొనసాగించాల్సి ఉండగా వరకు నేటి వరకు ఆ దాఖలాలు కనపడడం లేదు. అయితే ఇప్పటికి అటువంటి అటవీ ఉత్పత్తులు నిర్వీర్యం అయ్యి పాడైపోయినట్లు సమాచారం. ఇటువంటి సంఘటనలు అనేక పర్యాయాలు జరిగినట్లు సమాచారం. అవినీతి ఆరోపణలు వచ్చినప్పుడు కింది స్థాయి సిబ్బందిని, గోడౌన్ ఇంచార్జ్ గుమస్తాలను బాధ్యులను చేస్తూ సస్పెండ్ చేస్తూ చేతులు దులుపుకుంటున్నారే తప్ప .. ఇంత జరుగుతున్నా పరిశీలించి ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాల్సిన అధికారులపై ఎటువంటి క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడం గమనార్హం.

**-భద్రాచలం జీసీసీ పెట్రోల్ బంక్ అడ్డుకున్నది ఎవ్వరూ ..?**

**-పెట్రోల్ బంకులను సైతం వదలని కుంభకోణాల పర్వం ..**

గిరిజన సహకార సంస్థ ద్వారా పెట్రోల్ బంకులు స్థాపించాలని సంస్థ ఆర్థికాభివృద్ధిని మరింత మెరుగు పరుచుకోవాలని, వాహనదారులకు నాణ్యమైన పెట్రోల్, డీజిల్ అందిస్తూ మెరుగైన సేవలు అందివ్వాలని ధృఢసంకల్పంతో ఏజెన్సీ వ్యాప్తంగా ప్రభుత్వం, సంస్థకు సంబంధించిన స్థలాలలో పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తున్నారు. పాల్వంచ గిరిజన సహకార సంస్థ బ్రాంచ్ ఆధ్వర్యంలో ములకలపల్లి మండలంలో నిర్వహిస్తున్న పెట్రోల్ బంక్ లాభాలతో వాహనదారులకు మెరుగైన సేవలను అందిస్తూ వచ్చింది. అయితే ఇంతటి బాధ్యతయుతమైన ఆర్థికపరమైన లావాదేవీలతో కూడుకున్న బంకు నిర్వహణకు ఒక తాత్కాలిక ఉద్యోగిని నియమించడం అనేక ఆరోపణలకు తావిస్తుంది. సిబ్బంది అనుమానించినట్లే సుమారు రూ.60లక్షల కుంభకోణానికి పాల్పడినట్లు సంస్థ ఉన్నతాధికారులు తేల్చారు. నేటికి ఆ నిధులను రికవరీ చేయడంలో అధికారులు విఫలమయ్యారు. చర్ల మండలంలో ఏర్పాటు చేసిన పెట్రోల్ బంక్ విషయంలో కూడా అనేక అవరోధాలకు తావిస్తూ పై స్థాయి అధికారులకు పనిచేశారని ఆరోపణలు ఉన్నాయి. భద్రాచలం పట్టణ నడబొడ్డులో కోట్లాది విలువ చేసే భూమి కలిగి ఉన్న గిరిజన సహకార సంస్థ చుట్టుపక్కల అన్యాక్రాంతం అయిన భూములను కాపాడాలనే ఆలోచన ఏ కోణంలోను కనిపించిన దాఖలాలు లేవు. అంతేకాకుండా గత రెండు సంవత్సరాల క్రితమే ఉన్న ప్రదేశంలో పెట్రోల్ బంక్ పెట్టాలని తలపెట్టి సర్వం సిద్ధం చేసి స్థానిక పెట్రోల్ బంక్ యజమానులతో లోపాయికారి ఒప్పందం కుదుర్చుకుని అనుమతులు చేతికొచ్చే సమయంలో విరమించుకున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి. భద్రాచలంలో గిరిజన సహకార సంస్థ ఆధీనంలో పెట్రోల్ బంక్ ఏర్పాటు చేసి ఉండుంటే వాహనదారులకు మెరుగైన సేవలతో పాటు సంస్థ కూడా లాభాల పంట పండేది. కానీ భద్రాచలం పట్టణంలో ఉన్న పెట్రోల్ బంక్‌లు వ్యాపార పరంగా నష్టపోతామని భావించి జీసీసీ సంస్థ అధికారులను ప్రలోభాలకు గురిచేసి పెట్రోల్ బంక్ ఏర్పాటు నిర్ణయాన్ని మరుగుపరిచారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**-అన్ని తెలిసి చోద్యం చూస్తున్న ఏజెన్సీ ఉన్నతాధికారి**

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఆధీనంలో పనిచేస్తున్న గిరిజన సహకార సంస్థ పనితీరు అవినీతి ఆరోపణలతోను, కుంభకోణాలతోను కూరుకుపోయిందని నిత్యం సోషల్ మీడియాలోను కథనాలు వస్తున్నా .. ఆదివాసీ సంఘాల నుండి నేరుగా ఫిర్యాదులు అందుతున్నా .. సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ ఉన్నతాధికారి పూర్తి స్థాయి విచారణ చేపట్టి చర్యలు తీసుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఆదివాసీ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉన్నతాధికారి తక్షణమే స్పందించి ఇటువంటి అవినీతి ఆరోపణలపైన, కుంభకోణాలపైన ఉన్నత స్థాయి విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఈ అధికారి నిబద్ధతపై అనుమానం వ్యక్తం చేయాల్సి వస్తుందని ప్రజాసంఘాలు ఆరోపిస్తున్నాయి. ఉన్నతాధికారి కలిగించుకుని తక్షణమే భద్రాచలం పట్టణంలో పెట్రోల్‌బంక్ ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని ప్రజాసంఘాలు కోరుతున్నాయి. గిరిజన సహకార సంస్థలో జరుగుతున్న అవినీతి ఆరోపణలపైన, అధికారుల ఆస్తులపైన, కుంభకోణాలపైన ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు దృష్టి కేంద్రీకరించినట్లు సమాచారం.

# ముసలవ్వ మురిసింది..

**-తిరిగి వచ్చిన ఆగిపోయిన పెన్షన్**

**-వార్త కథనానికి స్పందన**

**-బతికుండగానే .. రికార్డులలో చంపేసిన మణుగూరు అధికారులు**

**-వార్త కథనంతో పెన్షన్ మంజూరుపై కదలిక వచ్చిన వైనం**

**-భర్త, పిల్లలు మృతిచెందడంతో పెన్షన్‌పైనే జీవనాధారం**

**-పెన్షన్ తీసుకున్న పత్రాలు చూపించి ఆనందబాష్పాలు కార్చిన కమలమ్మ**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :

ఆగిపోయిన పెన్షన్ తిరిగి వచ్చిందని ఆ ముసలమ్మ ముఖంలో చిరునవ్వులు చిందిస్తూ మురిసిపోయింది. తాను బ్రతికుండగానే అధికారుల పొరపాటుతో మణుగూరు మండలంలోని అధికారులు జరిపిన రికార్డుల తప్పిదంతో ఆ ముసలమ్మకు పెన్షన్ ఆగిపోవడంతో దిక్కుతోచని స్థితిలో పెన్షన్‌రాకపోతే పస్తులతోనే తన భవిష్యత్తు అనుకుంటూ ఆవేదన చెందుతున్న తరుణంలో వార్త పత్రికలో ఫిబ్రవరి 26వ తేదీన ఆ ముసలమ్మపై వార్త కథనం ప్రచురితమైంది. దీనితో ఆ ముసలమ్మ పెన్షన్ ఫైలు కదలిక వచ్చింది. వివరాలలోకి వెళితే దుమ్ముగూడెం మండలం దుమ్ముగూడెం గ్రామపంచాయతీలోని వర్క్‌షాపు గ్రామానికి చెందిన శెట్టి కమలమ్మ అనే వృద్ధురాలు పెన్షన్ డబ్బులతో జీవనం కొనసాగిస్తుంది. భర్త, ఇద్దరు పిల్లలు మృతిచెందడంతో వృద్ధాప్యంలో పెన్షనే ఆదారంగా బ్రతుకును లాగిస్తుంది. కమలమ్మ పిల్లలు ఇద్దరూ అనారోగ్యంతో అకాల మృతిచెందడంతో భర్త శెట్టి రాములుతో కలిసి బ్రతుకుదెరువు కోసం మణుగూరు మండలం సమితిసింగారం పంచాయతీలో కూలీ పనులు చేస్తూ అక్కడే జీవించారు. అక్కడ కూలీ పనులు చేస్తున్న సమయంలో సుమారు 15 సంవత్సరాల క్రితం భర్త కూడా అనారోగ్యంతో అక్కడే పెన్షన్ మంజూరు అయ్యింది. గత కొన్ని సంవత్సరాల క్రితం మణుగూరు మండలంలో జీవించలేక తన స్వగ్రామమైన వర్క్‌షాపు గ్రామానికి వచ్చి ఇక్కడే స్థిరపడింది. గత సంవత్సరం వచ్చిన గోదవరి వరదల వల్ల పెన్షన్ తీసుకోవడానికి ఆమె మణుగూరు మండలం వెళ్ళకపోవడంతో అక్కడ అధికారులు రెండు నెలలు వేచి చూసి శెట్టి కమలమ్మ మృతిచెందినట్లుగా రికార్డులలో రాసి ఉన్నతాధికారులకు పంపడంతో కమలమ్మ పెన్షన్ ప్రభుత్వం నిలుపుదల చేసింది. దీంతో గోదావరి వరదలు తగ్గిన తరువాత పెన్షన్ తీసుకోవడానికి అని మణుగూరు వెళ్ళగా మీ పెన్షన్ నిలిచిపోయిందంటూ అధికారులు సమాధానం చెప్పగా కంగు తిన్న శెట్టి కమలమ్మ చేసేదేమీ లేక తిరిగి తన స్వగ్రామమైన వర్క్‌షాపుకు చేరుకుంది. 2022వ సంవత్సరం అక్టోబర్ నెల నుండి కమలమ్మకు పెన్షన్ నిలిచిపోయింది. ఈ విషయమై ఫిబ్రవరి 26వ తేదీన వార్త పత్రికలో కమలమ్మ పెన్షన్ విషయమై ప్రచురించిన వార్త కథనానికి దుమ్ముగూడెం మండల పరిషత్ అధికారులు మణుగూరు మండల పరిషత్ అదికారులు స్పందించి కమలమ్మ బ్రతికే ఉందని దుమ్ముగూడెం మండలం వర్క్‌షాపులో నివసిస్తుందని ఒక నివేదికను జిల్లా ఉన్నతాధికారులకు పంపించారు. దీంతో డీఆర్‌డీవో కార్యాలయంలో కమలమ్మ పెన్షన్ పునఃరుద్దరించాలని జిల్లా కలెక్టర్‌కు నివేదిక పంపడంతో ఆమెకు పెన్షన్ తిరిగి మంజూరైంది. గడిచిన రెండు నెలల పెన్షన్ తన బ్యాంకు ఖాతాలో జమ అయ్యిందని, అట్టి పెన్షన్ సొమ్మును తీసుకున్నానని ప్రభాతవార్త విలేకరి ముందు ఆనందబాష్పాలతో కన్నీరు కార్చింది. తనకు పెన్షన్ తిరిగి మంజూరు చేసిన ప్రభుత్వ అధికారులకు కృతజ్ఞతలు తెలిపింది. ఇక నుంచి భవిష్యత్తుపై బెంగ ప్రభుత్వం తిరిగి మంజూరు చేసిన పెన్షన్‌తో ఆనందంగా జీవితం గడుపుతానంటూ ప్రభాతవార్త ముందు తెలిపింది.



# అకాల వర్షానికి నేలకొరిగిన భారీ వృక్షాలు

(మొదటి పేజీ తరువాయి..)

ప్రయాణీకులు, లారీ డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. అక్కడక్కడా విద్యుత్ స్తంభాలు కూడా విరిగిపడ్డాయి. దీంతో రాత్రి సమయంలో విద్యుత్‌కు అంతరాయం వాటిల్లింది. పట్టణంలో రెండు చోట్ల పిడుగులు పడ్డాయి. బంజార కాలనీలో ఇంటిపై చెట్టు పడటంతో నేలమట్టం అయ్యింది. అచ్యుతాపురం క్రాస్ రోడ్ వద్ద జెసిబి, ట్రాక్టర్‌పై భారీ వృక్షాలు పడ్డాయి. విద్యుత్ రావడానికి రెండు రోజుల సమయం పట్టవచ్చని అధికారులు వివరించారు. రోడ్లపై చెట్లను తొలగించే ప్రక్రియను నేడు చేపడతారని తెలుస్తోంది. ఎటువంటి ప్రాణాపాయం లేనప్పటికీ పామాయిల్ చెట్లు, నర్సరీలు నాశనమయ్యాయి.

## యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి హుండీ ఆదాయం లెక్కింపు

**-స్వామివారి హుండీ ఆదాయం రూ.2,05,55,422**

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*



యాదాద్రి శ్రీ లక్ష్మీనరసింహ స్వామివారి హుండి లెక్కింపు కార్యక్రమం గురువారం నిర్వహించారు. శ్రీస్వామివారి 21 రోజుల హుండి ఆదాయం రూ.2,05,55,422(రెండు కోట్ల ఐదు లక్షల యాభై ఐదు వేల నాలుగు వందల ఇరవై రెండు రూపాయాలు) వచ్చిందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి గీతారెడ్డి పాత్రికేయులకు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ... మిశ్రమ బంగారం 45 గ్రాములు, మిశ్రమ వెండి 3.100 కిలోగ్రాములు, వీదేశీ నగదైన అమెరికా 628 డాలర్లు, యూఏఈ 20 దిరామ్స్, ఆస్ట్రేలియా 100 డాలర్స్, కెనడా 20 డాలర్స్, నేపాల్ రూ.70, న్యూజిలాండ్ 40 డాలర్స్, సింగపూర్ 5 డాలర్స్, కువైట్ 1/6 దీనార్, బోట్స్వానా 20 పౌలా, మలేషియా 14 రింగిట్, సౌత్ అరేబియన్ 16, మల్దివెస్ 5, మాయన్ మరిక్యల్డ్ 1000, ఒమన్ 400, మౌరిటిస్ 200, సౌత్ ఆఫ్రికా 20, బుటన్ 10 వచ్చినట్లు వివరించారు. ఈ హుంబా లెక్కింపు కార్యక్రమంలో దేవస్థాన అదికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణం

*మఠంపల్లి మే 11 ప్రభాతవార్త*



ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసిం హస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో గురువారం ప్రత్యే క పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్రోక్తంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించు కొని తరించారు. స్వామివారి కళ్యాణం అనంతరం గరుడ వాహనసేవ కార్య క్రమాన్ని కన్నుల పండువగా నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు విజయ్‌కుమార్, మట్టపల్లిరావు, కార్యనిర్వహ ణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణచారు ్యలు, లక్ష్మినర్సి ంహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలి

*తిప్పర్తి, మే 11, ప్రభాతవార్త:*

ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని కనీస వేతనం రూ.26వేలు నిర్ణయించాలని విఓఏల మండల అధ్యక్ష కార్యదర్శులు ఎలుక కోటిరెడ్డి లెంకల వసంత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తిప్పర్తి మండల కేంద్రంలోని మండల సమాఖ్య ఆఫీసు ముందు విఓఏ 25వ రోజులో భాగంగా విఓఏల సమ్మెలో భాగంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రభుత్వం కార్మికుల దీర్ఘకాలికంగా పెండింగ్‌లో ఉన్న ఐకెపి విఓఏల సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర వ్యాప్తంగా నిరవాదిక సమ్మె చేస్తున్న సమ్మెకు పూర్తిగా మద్దతు తెలియజేయటం జరిగింది. వెంటనే విఓఏల సమస్యలను పరిష్కరించాలని ఆరోగ్య భీమా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వ గుర్తింపు కార్డులు ఇవ్వాలని విఓఏలను సీసీలుగా ప్రమోషన్లు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి యూనియన్లతో చర్చలు జరిపి డిమాండ్ అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో మంత్రాల మంగమ్మ సైదయ్య సామ్రాజ్యం రుమాన సువర్ణ, రమణ, సంధ్య, సైదులు, స్రవంతి పాల్గొన్నారు.

### భాషా ప్రమాణాలకు శతక పద్యాలు దోహదపడతాయి

## రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ దేవసేన

*సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:*



ప్రాథమిక స్థాయి నుండే విద్యార్థులలో నైతిక విలువలతో పాటు మాతృభాషలోగల నైపుణ్యాలను పెంపొందించడానికి శతక పద్యాలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలంగాణ రాష్ట్ర విద్యాశాఖ డైరెక్టర్ శ్రీ దేవసేన అన్నారు. గురువారం జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత బి. మధుసుధనరాజు పీఆర్‌టియు,టిఎస్. విద్యా విషయక మాస పత్రిక సబ్ ఎడిటర్ చిత్తులూరి ప్రసాద్‌లు తెలంగాణ విద్యాశాఖ డైరెక్టర్‌ను కలిసి వేమన భాషామృతం పుస్తకాన్ని అందజేశారు. ఖమ్మం జిల్లా సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో గతంలో ఈ పుస్తకాన్ని వినియోగించి సత్ఫలితాలు పొందినట్లు తెలిపారు. ఈ పుస్తకాన్ని పరిశీలించిన దేవసేన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాథమిక, ప్రాథమికోన్నత తరగతుల విద్యార్థులకు ఈ పుస్తకాలుదోహదపడతాయని అన్నారు. విద్యాశాఖ ద్వారా రాష్ట్రంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలకు అందే విధంగా చర్యలు తీసుకుంటానని ఆమె వివరిస్తూ ఎస్.సి.ఈ ఆర్టీకి వేమన భాషామృతాన్ని పంపార

**విద్యాశాఖ మంత్రికి, డైరెక్టర్‌కు కృతజ్ఞతలు :**

సత్తుపల్లి స్కూల్ కాంప్లెక్స్ పరిధిలో రూపొందించిన వేమన భాషామృతం పుస్తకాన్ని పరిశీలించి అమలుకు తగు చర్యలు తీసుకుంటున్న తెలంగాణ విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ డైరెక్టర్ దేవసేనలకు సహకరించిన పిఆర్‌టియు టిఎస్. రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు పింగలి శ్రీపాల్ రెడ్డి, బీరెల్లి కమలాకర్‌లకుజాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత మధుసుధనరాజు , పీఆర్‌టియు టిఎస్. సబ్ ఎడిటర్ ప్రసాద్‌లు ధన్యవాదాలు తెలియజేశారు.

## అమెరికా వెళ్లి వచ్చిన సింగరేణి జీఎం

### స్వాగతం పలికిన కిష్టారం పీవో, సిబ్బంది



*సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:*

కొత్తగూడెం సింగరేణి ఏరియా జనరల్ మేనేజర్ జక్కం రమేష్ నెల రోజుల క్రితం అమెరికా పర్యటనకు వెళ్లారు. నెల రోజుల పాటు అమెరికా పర్యటనను విజయవంతంగా ముగించుకొని తిరిగివచ్చిన జీఎం రమేష్ ను కిష్టారం ప్రాజెక్టు ఆఫీసర్ నర్సింహారావు,సర్వే ఆఫీసర్ శ్రీనివాస్, ఏరియా ఇంజనీర్ రఘురామ్‌రెడ్డి, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ముక్కపాటి వెంకటేశ్వరావులు జీఎం రమేష్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు

## ధాన్యం కొనుగోలు కేంద్రాలు సందర్శించిన కలెక్టర్

*నకిరేకల్, మే 11, ప్రభాతవార్త:*

కొనుగోలు కేంద్రాలకు వచ్చిన ధాన్యం కొనుగోలు చేసి మిల్లులకు తరలించాలని జిల్లా కలెక్టర్ టి. వినయ్‌కృష్ణారెడ్డి అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టర్ నల్లగొండ మండలం చిన్న సూరారం, నకిరేకల్ మండలం తాటికల్ కేతేపల్లి మండలం ఇనుపాముల గ్రామాలలో ఏర్పాటు చేసిన ఐకెపి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను సందర్శించారు. కొనుగోలు కేంద్రాలలో కొనుగోళ్ళ తీరును, చెల్లింపులు గురించి కలెక్టర్ రైతులు, కొనుగోలు కేంద్రాల నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. కొనుగోలు కేంద్రంకు వచ్చిన ధాన్యంను లారీలు, ట్రాక్టర్‌లు ఏర్పాటు చేసి మిల్లులకు తరలించాలని అన్నారు. ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టర్‌లు కూడా అవసరమైన లారీలు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మిల్లులకు వచ్చిన ధాన్యం మిల్లర్‌లు హమాలీలను పెంచి త్వరగా దిగుమతి చేసుకొని లారీలను పంపించాలని కలెక్టర్ అధికారులకు మిల్లర్‌లకు సూచించారు.

# నేరాలు-దారుణాలు

## విద్యుత్ షాక్‌తో దుక్కిటెద్దు మృతి

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 11*



గాలి దుమారం వాతావరణ ప్రతికూల పరిస్తితుల ప్రభావంతో పాటు విద్యుత్ అదికారుల నిర్లక్ష్యం కారణంగా విద్యుత్ షాక్‌కు గురై గురువారం జైత్రాంతండాలో దుక్కిటెద్దు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. రైతు గుగులోతు సీతారాములు తెలిపిన వివరాల ప్రకారం అర్ధరాత్రి సమయంలో విద్యుత్‌వైర్లతో ఆ ప్రాంతంలో ఉన్న దుక్కిటెద్దు షాక్‌కు గురికావడంతో చనిపోయిందని ఆవేదనగా తెలిపారు. తాను పూర్తిగా దుక్కిటెద్దుల సహకారంతోనే సాగుచేస్తున్నానని వ్యవసాయ సీజన్ సాగు సమయంలో మృతి చెందడంతో తాను జీవనాధారం కోల్పోయానని పేర్కొన్నారు విద్యుత్ శాఖ అధికారులు తమకు న్యాయం చేసి నష్టపరిహారం అందజేసేలా చర్యలు తీసుకోవాలని వేడుకున్నాడు. ఇటీవల గాలి దుమారం ప్రబావంతో ఏజెన్సీ ప్రాంతాలలో విద్యుత్ స్థంబాలు ఒరగడంతోపాటు విద్యుత్‌వైర్లు తెగిపోతున్నాయి. గత ఐదారు రోజులుగా ప్రతి రోజు గాలి దుమారం ఉరుములు మెరుపులతో వాతావరణం మార్పులతో విద్యుత్ సరఫరాకు తీవ్ర అంతరాయం కలగడంతోపాటు పలుచోట్లు ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి.

## ఇంటర్ విద్యార్ధిని ఆత్మహత్య

*కారేపల్లి, ప్రభాతవార్త, మే 11*



ఇంటర్ ఫలితాలలో తాను ఫెయిల్ అయా ్యయని తీవ్ర మనస్తాపానికి గురైన ఓ విద్యార్ధిని మృతి చెందిన సంఘటన సింగరేణి మండలంలో చోటుచేసుకుంది. కారేపల్లి ఎస్ఐ రామారావు తెలిపిన వివరాల ప్రకారం సింగరేణి మండలం సూర్యాతండాకు చెందిన అజ్మీర స్పందన (17) కారేపల్లిలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మొదటి సంవత్సరం సిఇసి పరీక్షలు రాసింది మంగళవారం ఇంటర్ ఫలితాలు వెలువడటంతో స్పందన ఫెయిల్ అవడంతో మనస్తాపానికి గురైన ఆమె ఇంట్లో ఉన్న పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడింది. కుటుంబసభ్యులు గమనించి ఆసుపత్రికి తీసుకెళ్లి వైద ్యం అందిస్తున్న క్రమంలో చనిపోయింది. ఈ ఘటనపై కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

## నీటి సంపు గోడ కూలి వ్యక్తి మృతి



*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*

మండల కేంద్రమైన కల్లూరులో నూతనంగా నిర్మిస్తున్న హాస్పటల్ ప్రాంగణంలో నీటి పంపు గోడ కూలి అంబేద్కర్ నగర్ కాలనీకి చెందిన మేక స్వామి (55) ప్రమాదవశాత్తు మృతిచెందారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హుటాహుటిన ఘటనా స్థలికి చేరుకుని ప్రమాద స్థలిని పరిశీలించి, ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న మృతదేహాన్ని సందర్శించి స్వామి మృతి పట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తూ తీవ్ర సంతాపం, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఘటన పట్ల స్థానిక పోలీస్‌లకు సమాచారమిచ్చి తక్షణ సహాయక చర్యలు చేపట్టాలని, సంబంధిత కాంట్రాక్టర్‌తో మాట్లాడి బాధిత కుటుంబానికి న్యాయం జరిగే విధంగా చూస్తామని వారి కుటుంబానికి అండగా ఉంటామని తెలిపారు. బాధిత కుటుంబానికి అండగా ఉండే విధంగా తక్షణ కార్యక్రమాలను చేపట్టాలని స్థానిక ప్రజాప్రతినిధులకు, ఎంపిపి బీరవల్లి రఘు నాయకులకు పురమాయించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి బీరవల్లి రఘు, జట్పీటిసి కట్టా అజయ్‌కుమార్, రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, ఎఎంసి వైస్‌చైర్మన్ కాటమనేని వెంకటేశ్వరరావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.




## వికసించిన జగ్గారం విద్యాకుసుమాలు

*అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.*



చదువులో రాణించాలనే కృషి.పట్టుదలవుంటే పేదరికం అడ్డుకాదని నిరూపించారు జగ్గారంకు చెందిన బొల్లు సిస్టర్స్. గ్రామానికిచెందిన బొల్లు ఏడుకొండలు, ఉపేంద్రది వ్యవసాయ కుటుంబం .వారి కుమార్తెలు ఖమ్మం గురుకులంలో చదివి యశ్విని ఇంటర్ ఎంఈసీ గ్రూపులో 500 మార్కులకు 494మార్కులు సాధించగా,మోహనశ్రీ 10వ తరగతిలో 10జిపిఎ సాధించింది.ఖమ్మం గురుకులంలో అత్యధిక మార్కులు సాధించిన అక్కాచెల్లెళ్లకు మండలంలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## పొదెంపై రేగా అనుచిత వ్యాఖ్యలను ఖండించిన కాంగ్రెస్ నాయకులు

*అశ్వాపురం,మే11,ప్రభాతవార్త.*



భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్యపై ప్రభుత్వవిప్,పినపాక శాసనసభ్యులు రేగా కాంతారావు చేసిన అనుచిత వ్యాఖ్యలను మండల కాంగ్రెస్నాయకులు ఖండించారు.గురువారం మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో పార్టీ మండల అధ్యక్షుడు ఒరుగంటి బిక్షమయ్య అధ్యక్షతన జరిగిన ముఖ్యనాయకుల సమావేశంలో పార్టీ సీనియర్ నాయకులు గాదె కేశవరెడ్డి మాట్లాడుతూ బుధవారం దుమ్ముగూడెం మండలంలో జరిగిన తునికాకుబోనస్ చెల్లింపుల ప్రభుత్వ అధికారిక కార్యక్రమంలో పొదెంపై రేగా కాంతారావు చేసిన వ్యాఖ్యలు,ప్రవర్తించిన తీరుపట్ల తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేశారు.జిల్లా కలెక్టర్,ఎస్పీ,ఫారెస్ట్ అధికారులు పాల్గొన్న కార య్రక్రమాన్ని అధికారపార్టీ నాయకులు రాజకీయవేదికగా మలచుకొని,తోటి గిరిజన ఎమ్మెల్యేగా గుర్తించకుండా రేగా ప్రవర్తించిన తీరుపట్ల ప్రజలు అసహ్యించుకుంటున్నారని,సభ జరిగిన వీడియోను పరిశీలిస్తే ఎవరు ఏం మాట్లాడారో అర్దం అవుతుందని,ఆరిపోయే దీపానికి వెలుతురెక్కువని,ప్రజలు నిశితంగా గమనిస్తున్నారని,సరైన సమయ ంలో తగిన శాస్తి తప్పదని అన్నారు.ఈ సమావేశంలో బట్టీలగుంపు సర్పంచ్ బట్టా సత్యనారాయణ,బీసీ సెల్ మండల అధ్యక్షుడు బచ్చు వెంకటరమణ,సబ్కా వీరయ్య,తూము వీరరాఘవులు,ఊకె లక్ష్మీనారాయణ,పొడుతూరి రాంబాబు,ఈనెపల్లి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## నేత్రపర్వంగా హనుమాన్ శోభాయాత్ర

*మణుగూరు రూరల్,మే 11 ప్రభాతవార్త:*



మణుగూరు మండల కేంద్రంలో హనుమాన్ భకు ్తలు, మాలధార స్వాములు హనుమాన్ శోభయాత్ర నేత్రపర్వంగా నిర్వహిం చారు. గురువారం ఈ శోభాయాత్ర పివీ కాలనీ హనుమాన్ టెంపుల్ వద్ద నుండి అంబేడ్కర్ సెంటర్,తెలంగాణ చౌరస్తా మీదుగా ఈ శోబాయాత్ర జై శ్రీరామ్ అంటూ నినాదాలతో సాగింది. శోభాయాత్రలో లింగంపల్లి రమేష్,బ్రహ్మతేజ భక్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ కార్యక్రమమా లేదా పార్టీ ప్రోగామా ..?

**-తునికాకు బోనస్ల పేరుతో పార్టీ గొప్పలు చెప్పుకుంటున్న బీఆర్ఎస్ నేతలు**

**-కరకగూడెం మండల కాంగ్రెస్ నాయకులు**

*కరకగూడెం, ప్రభాతవార్త :*

కరకగూడెం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సయ్యద్ ఇక్బాల్హుస్సేన్ ఆధ్వర్యంలో ముఖ్యకార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. తునికాకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమాలు ఏర్పాటు చేసి బీఆర్ఎస్ పార్టీ నాయకులు గొప్పలు చెప్పుకుంటున్నారని, అడవిని నమ్ముకుని జీవిస్తున్న గిరిజనులకు తెలంగాణ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారని అంటున్నారని, మరి గిరిజనులు, వలస ఆదివాసీలు సాగు చేసుకుంటున్నటువంటి పోడు భూములను ఎందుకు లాక్కున్నారని ప్రశ్నించారు. రిజర్వేషన్ పరంగా వారికి ఇచ్చిన ఎందుకు నెరవేర్చలేదని, పోడు భూముల పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని, ఎన్నికలప్పుడు తప్ప ఆదివాసీలను



ఇప్పుడు ఎందుకు పట్టించుకోవడం లేదని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అదేవిధంగా భద్రాచలం నియోజకవర్గంలో దుమ్ముగూడెం మండలంలో ఏర్పాటు చేసిన తునికాకు బోనస్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే రేగా కాంతారావు పాల్గొని ప్రసంగిస్తూ పార్టీ గురించి, ఎన్నికల గురించి మాట్లాడుతుండగా దానిని ఖండించిన భద్రాచలం ఎమ్మెల్యే పొదెం వీరయ్యను పట్టుకుని నువ్వు అని సంబోధించడం పద్దని కాదని, వారిని అనే స్థాయికి కూడా మీకు లేదని హెచ్చరించారు. ఒక ప్రభుత్వ కార్యక్రమం పెట్టినప్పుడు ఐఏఎస్ ఆఫీసర్లు, ప్రభుత్వ అధికారులు కార్యక్రమంలో పాల్గొంటారని, అటువంటి కార్యక్రమంలో పార్టీల గురించి, ఎన్నికల గురించి ప్రస్తావన రాకూడదని కూడా బీఆర్ఎస్ పార్టీ నాయకులకు తెలియదని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ కార్యక్రమానికి పార్టీ కార్యక్రమానికి కూడా తేడా లేకుండా బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఎన్నికల ప్రచారం చేసుకుంటున్నారన్నారు. ఎమ్మెల్యే రేగా కాంతారావు మీరు గొప్పలు చెప్పుకోవడం కాదని, ముఖ్యమంత్రి కేసిఆర్ ఖమ్మం పర్యటనలో భాగంగా అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలకు నష్టపరిహారంగా రైతులకు ఎకరానికి రూ.10వేలు అందిస్తామని ప్రకటించారని, వ్యవసాయ శాఖ మంత్రిని తీసుకుని వచ్చి రైతులకు పరిహారం అందించాలని, అదేవిధంగా తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. లేనియెడల కాంగ్రెస్ పార్టీ పేద ప్రజలకు రైతులకు ఎల్లప్పుడూ అండగా ఉండి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో వారి పక్షాన నిలబడి పెద్ద ఎత్తున నిరసనలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల ప్రధాన కార్యదర్శి పోలేబోయిన సీతారాంబాబు, బట్టుపల్లి గ్రామపంచాయతీ సర్పంచ్ తోలెం నాగేశ్వరరావు, కొమరం సుబ్బారావు, సోలం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ఎండలు బాబోయ్ ఎండలు

**-భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భానుడి భగ..భగ**

*మణుగూరు రూరల్,మే 11 ప్రభాతవార్త:*

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొన్ని రోజుల వరకూ వర్షాకాలం వచ్చిందంటూ కూల్ వాతావరణంలో ఎంజాయ్ చేసిన మణుగూరు మండల ప్రజలు నేడు భానుడు భగభగలతో ప్రజలను భయపెడుతున్నాడు. ఓవైపు సూర్యతాపం..మరోవైపు ఉక్కపోతతో జనం ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. కొన్ని రోజులుగా జిల్లాలోనే కొత్తగూడెం,ఇల్లందు,మణుగూరులో అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదు అవుతున్నాయి. పలు ప్రాంతాల్లో గరిష్ట ఉష్ణోగ్రత 40 డిగ్రీల సెల్సి యస్ దాటిందని తెలిపింది. భనుడి భగభగలతో సెగలు కక్కుతున్నారు. ప్రజలు బయటకు రావాలంటే భయపడుతున్నారు. గత మూడు రోజులుగా ఎవరిని కదిపినా ఇవే



మాటలు వినిపిస్తున్నాయి. పిల్లలు, వృద్దులు, గర్భిణులు బయటకు రావడం లదు.అత్యవసర పనులకు వచ్చిన వారు శీతలపానీయాలు, జ్యూస్,కొబ్బరిబొండాలను తాగడం కనిపించింది. వేడికి గాలిలో తేమశాతం పడిపోవడంతో వడగాడ్పులు తోడయ్యాయి. రోడ్డు వెంట నడిచేవారు సైతం వేడిగాలులు తాళలేక ఇబ్బందులు పడుతున్నారు. చెట్ల నీడకు వెళ్తున్నారు. మధ్యాహ్నం 12,1గంటల సమయంలో భానుడు నిప్పులు కక్కుతున్నాడు.. మణుగూరు ప్రధాన రహదారి నిర్మానుష్య మయింది. వడదెబ్బకు గురికాకుండా వేసవితాపం నుంచి రక్షించుకునేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. నీటిని ఎక్కువగా తాగాలి.. మణుగూరు ప్రముఖ డాక్టర్ శశిధర్: వేసవికాలంలో ప్రతీ ఒక్కరు మంచినీరును ఎక్కువగా తాగాలి.రోజురోజుకు ఉష్ణోత్రగలు పెరుగుతున్న దృష్ట్యా ముందస్తా జాగ్రత్తలు తీసుకోవాలని,పిల్లలు,వృద్దులు బయటకు రాకుండాజాగ్రత్తలు పడాలన్నారు. ఉదయం 11గంటలోపే పనులు ముగించుకొని ఇంటికి చేరుకోవాలన్నారు.ఆపై సాయంత్రం 5గంటల తర్వాత వెళితే మంచిదన్నారు.అత్యవసర సమయాల్లో బయటకు వెళ్లాఇ్స వస్తే గొడుగును తప్పనిసరిగా వెంట తీసుకు వెళ్లాలన్నారు.నీటి శాతం ఎక్కువగా ఉండే పుచ్చకాయలు కీర దోసకాయలు,మజ్జిగ తీపుకుంటే వేసవి తాపం నుంచి ఉపశమనం పొందవచ్చు.

# నిబంధనలు అతిక్రమిస్తే ఉపేక్షించేది లేదు

**-ఆటో డ్రైవర్లు సత్ప్రవర్తనతో మెలగాలి**

**- మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు**

*మణుగూరు రూరల్,మే 11 ప్రభాతవార్త:*

ప్రయాణికుల,ప్రజల ప్రాణ రక్షణ ముఖ్యమని నిబంధనలు అతిక్రమించి ఇష్టాను సారంగా మద్యం మత్తులో ఆటోలను నడిపితే ఉపేక్షించేది లేదని మణుగూరు డీఎస్పీ రాఘవేంద్రరావు ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గురువారం మణుగూరు వేణు రెస్టారెంట్ కాన్పరెన్స్ హాల్లో జరిగిన ఆటో డ్రైవర్ల అవగాన సదస్సులో డీఎస్పీ ముఖ్య అతిధిగా పాల్గొని మాటా్లడారు.. ఆటో డ్రైవర్లు తమ ఆటోలలో



పరిమితికి మించి ప్రయాణీకులను తీసుకు వెళ్లడం వల్లన ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయన్నారు. ఇది చట్టరీత్య నేరమన్నారు. ప్రతి ఒక్కరు కాకీ షర్ట్ ధరించాలని తప్పని సరిగాడ్రైవింగ్ లైసెన్స్,ఆటోకు సంబంధించిన పేపర్స్ కలిగి ఉండాలన్నారు. ఇష్టారాజ్యంగా రోడ ్లపై ఆటోలను నిలిపి ట్రాఫిక్కు,ప్రజలకు ఇబ్బందులు కలిగించవద్దన్నారు. ప్రయాణీ కులతో మర్యాదపూర్వకంగా మాట్లాడి, వారిని సురక్షి తంగా గమ్యస్థా నాలకు చేర్చాలన్నారు. అతి త్వరలో పోలీస్ శాఖ ఆధ్వర్యంలో మణుగూరు ఆటోలకు నంబర్లు ఇవ్వడం జరగుతుందన్నారు. ప్రతి ఆటో డ్రైవర్ ప్రయాణికుల పట్ల సత్ప్రవర్తనతో మెలగాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ.ముత్యం రమేష్, ఏఎస్సైలు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ అద్భుతం

### సభను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు



ఎర్రుపాలెం, ప్రభాతవార్త : తెలంగాణ కాంగ్రెస్ అధికారంలోకి ఏం చేస్తుందో హైద్రాబాద్ సరూర్‌నగర్‌లో యువ సంఘర్షణ సభలో హైద్రాబాద్ యూత్ డిక్లరేషన్ ద్వారా పీసీసీ ఛీఫ్ రేవంత్‌రెడ్డి, శాసనసభాపక్ష నేత మల్లుభట్టి విక్రమార్క స్పష్టం చేశారని ఎర్రుపాలెం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గురువారం జరిగిన ముఖ్యకార్యకర్తల సమావేశంలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. ప్రియాంక గాంధీ ముఖ్యఅతిధిగా పాల్గొన్న నిరుద్యోగ యువ సంఘర్షణ సభలో మహిళా, యువత కోసం కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత అందించే ప్రత్యేక పథకాలను ప్రకటించారన్నారు. 18 సంవత్సరాలుపై బడి చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్‌లు, యువకులకు ఉద్యోగం వచ్చే వరకు ఉపాధి కల్పించే వరకు ప్రతి నెల రూ. 4వేలు అందిస్తున్నట్లు ప్రకటించారన్నారు. తెలంగాణలో యువత ఎదుర్కొంటున్న ఇబ్బందులను ప్రస్తావించిన రేవంత్‌రెడ్డి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన వెంటనే యువత కోసం అమలు చేయబోయే పథకాలను డిక్లరేష్ రూపంలో ప్రకటించారు. కాంగ్రెస్ యూత్ డిక్లరేషన్‌లోని ముఖ్యాంశాలను వివరించారు. అమరవీరులు, ఉద్యమకారులకు గుర్తింపు కార్డులు అందజేస్తామన్నారు. ఈ సభకు ఎర్రుపాలెం మండలం నుండి పాల్గొన్న ప్రతి ఒక్క కార్యకర్తకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెం పీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, అనుమోలు వెంకట కృష్ణారావు, నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, గూడేటి బాబురావు, సగుర్తి వెంకట నారాయణ, బాణవత్ శ్రీను, దేవరకొండ అనిల్‌కుమార్, తిప్పబత్తిన మేరి చిన్నయ్యన, దేవరకొండ ఏడుకొండలు, సూరంశెట్టి రాజేష్, తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు పండించిన ప్రతి గింజను కొంటాం...

### మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం





చింతకాని, మే 11, ప్రభాతవార్త : దేశానికి అన్నం పెట్టే రైతన్నను ఆదుకోవాల్సిన బాధ్యత మనదేనని, రైతులకు ముఖ్యమంత్రి కేసీఆర్ ఎప్పుడూ అండగా ఉంటారని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ గురువారం పేర్కొన్నారు. ఈ సందర్భంగా మార్క్‌ఫైడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రమైన చింతకాని సొసైటీలో ప్రభుత్వం ఏర్పాటు చేసిన మొక్కజొన్న కొనుగోలు కేంద్రాన్ని మంత్రి పువ్వాడ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... రైతులు తాము పండించిన పంట నష్టపోకుండా ఉండేందుకు, రైతు సంక్షేమమే ధ్యేయంగా తమ ప్రభుత్వం పని చేస్తుందని అందుకే అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని సైతం కొంటామని ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వమే రైతు సంక్షేమ ప్రభుత్వం అని, వ్యవసాయాన్ని దేశంలోనే అగ్రభాగాన నిలిపిన ఒకే ఒక వ్యక్తి కేసీఆర్ అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ గౌతమ్, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామా నాగేశ్వరరావు, రాష్ట్ర విత్తనాభివృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేకశ్వరరావు, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, డీసీఎం చైర్మన్ రాయల శేషగిరి, టీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బొమ్మెర రామ్మూర్తి, చింతకాని సొసైటీ చైర్మన్ కొండపల్లి శేఖర్‌రెడ్డి, జడ్పీటీసీ సభ్యులు తిరుపతి కిషోర్, ఎంపీపీ కోపూరి పూర్ణయ్య, ఎంపీడీవో తేలూరి శ్రీనివాసరావు, తహాశీల్దార్ మాలోత్ మంగీలాల్, టీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు పెంట్యాల పుల్లయ్య, వైస్ ఎంపీపీ గురజాల హన్మంతరావు, నాయకులు నూతలపాటి వెంకటేశ్వరరావు, బొడ్డు వెంకటరాములు, పొనుగోటి రత్నాకర్, ఆయా గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న ఏసీపీ రెహమాన్

### ప్రమాదం జరిగిన యువకుడిని తన వాహనంలో ఆస్పత్రికి తరలించిన ఘటన



చింతకాని, మే 11, ప్రభాతవార్త : ఒకవైపు భారీగా కుండపోత వర్షం.. మరోవైపు ఎటువంటి వాహనాలు రాకపోకలకు వీలు లేకుండా ఉంది. ఈ నేపథ్యంలో అటుగా వెలుతున్న వైరా ఏసీపీ రెహమాన్ ప్రమాద ఘటనను చూసి చలించి మానవత్వాన్ని చాటుకున్న ఘటన గురువారం చింతకాని మండల సమీపంలో చోటుచేసుకుంది. స్దానికులు వివరాల ప్రకారం... కోదుమూరు, వందనం మధ్యలో గ్రీస్ పీల్ట్ హైవే బ్రిడ్జి నిర్మాణ పనులు చేపడుతున్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూలీలు స్ధంబాలు వేస్తూ పనుల్లో నిమగ్నమైయ్యారు. దీంతో ఆకస్మాత్తుగా ఒక్కసారిగా వచ్చిన ఈదురుగాలుల దుమారానికి కూలి పనిచేస్తున్న ఉత్తరప్రదేశ్ యువకుడు బట్లు కాలు పై స్ధంభం పడిపోయి పూర్తిగా నుజ్జునుజ్జు అయిందని దీంతో ఈదురుగాలులు భారీ వర్షానికి అటుగా ఎటువంటి వాహనాలు కూడా రాకుండా నిలిచిపోవడం జరిగిందన్నారు. ఈ నేపథ్యంలో చింతకాని మంత్రి పర్యటనలో భాగంగా అటుగా వెలుతున్న వైరా ఏసీపీ రెహమాన్ ఆ ప్రమాదాన్ని గమనించి ఎటువంటి వాహనాలు రాకపోవడంతో వెంటనే తన వాహనం ద్వారా ఖమ్మం ఆస్పత్రికి తరలించారు. ఏసీపీ గన్ మెన్‌తో పాటు డ్రైవర్, సిబ్బంది ఆ యువకుడిని పట్టుకొని కారులోకి ఎక్కించి ఏసీపీ దగ్గరుండి ఆస్పత్రికి తీసుకెళ్ళిన ఏసీపీతో పాటు గన్‌మ్యాన్, డ్రైవర్ సిబ్బందిని అక్కడున్న స్దానికులు అభినందనలు తెలిపారు.






## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ



ఎర్రుపాలెం, ప్రభాతవార్త : ఎర్రుపాలెం కాంగ్రెస్ మండల కమిటీ ఆధ్వర్యంలో గురువారం ఉదయం వివిధ గ్రామాలకు చెందిన ముగ్గురు లబ్ధిదారులకు స్థానిక శాసనసభ్యులు భట్టి విక్రమార్క మల్లు కృషితో మంజూరైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను మండల కాంగ్రెస్ అధ్యక్షులు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి చేతులమీదుగా పంపిణీ చేశారు.

ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు శీలం ప్రతాప్‌రెడ్డి, ఉపాధ్యక్షులు బండారు నరసింహారావు, శీలం శ్రీనివాసరెడ్డి, ఎర్రుపాలెంపీఏసీఎస్ ఉపాధ్యక్షులు కడియం శ్రీనివాసరావు, అనుమోలు వెంకట కృష్ణారావు, నాయకులు కంచర్ల వెంకట నరసయ్య, గూడేటి బాబురావు, సగుర్తి వెంకట నారాయణ, బాణవతు శ్రీను, దేవరకొండ అనిల్‌కుమార్, తిప్పాబత్తిన మేరీ చిన్నయ్య, దేవరకొండ ఏడుకొండలు, సూరంశెట్టి రాజేశ్, నాగబాబు, తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ టోర్నమెంట్ సన్నాహక సమావేశం



ఎర్రుపాలెం, ప్రభాతవార్త : ఎర్రుపాలెం ఎంపీడీవో కార్యాలయంలో గురువారం ఎంపీపీ దేవరకొండ శిరీష అధ్యక్షతన సీఎం కప్పు టోర్నమెంట్ సన్నాహక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంపీడీవో శ్రీనివాసరావు, ఎంఈవో ప్రభాకర్, పీఈటీలు హాజరయ్యారు. ఈ నెల 15,16,17 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఎర్రుపాలెంలో సీఎం కప్ మండల స్థాయి కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్ పోటీలు బాల బాలికలకు నిర్వహించాలని, మండల పరిధిలోని 31 గ్రామపంచాయతీలకు సంబంధించిన క్రీడాకారులు వయస్సు 15 నుండి 36 వరకు సంబంధిత సర్పంచ్‌లు, సెక్రటరిల క్రీడాకారులకు ఆధార్‌కార్డు ద్వారా ఎంట్రీల కొరకు టీంలు ఈ నెల 13వ తేదీన సాయంత్రం 5 గంటలలోపు రిపోర్టు చేయాలని సర్పంచ్‌లకు సూచించారు.

వివరాలకు 9959483175 ఎంఈవో వై.ప్రభాకర్, వ్యాయమ ఉపాధ్యాయులు జమలయ్య 7337291398 నెంబర్‌లను సంప్రదించాలని సూచించారు. 14వ తేదీన ట్రాలు నిర్వహిస్తామని, ఎంపీపీ దేవరకొండ శిరీష తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు చిన్న విజయరాజ్, మారాబత్తుల జములయ్య, సత్యనారాయణరెడ్డి, నాగేశ్వరరావు, సాంబశివరెడ్డి, రవిత్రిపుర తదితరులు పాల్గొన్నారు.




## దేవాలయ పునర్నిర్మాణానికి విరాళం

<u>*పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:*</u>

మండలంలోని కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన పెద్దమ్మతల్లి ఆలయ పునర్నిర్మాణాలకు సుజాతనగర్, వేపలగడ్డకు చెందిన అమ్మవారి భక్తులు తాతపురి అంజలి రూ.5116 విరాళంగా అందజేశారు. పూజల అనంతరం అర్చకులు ఆశీర్వచనంతో పాటు అమ్మవారి శేషవస్త్రాలు ప్రసాదంగా అందించారు.



## జేపిఎస్‌లను బెదిరించటం సరికాదు

<u>*భూపాలపల్లిరూరల్, మే11, ప్రభాతవార్త*</u>

జూనియర్ పంచాయతి కార్యదర్శులను, ఔట్ సోర్సింగ్ పంచాయతి కార్యదర్శులను విధుల్లో చేరకుంటే ఉద్యోగాల నుండి తొలగిస్తామని ప్రభుత్వం బెదిరించటం నిజంగా దుర్మార్గమని టీపీసీసీ సభ్యుడు గండ్ర సత్యనారాయణరావు అన్నారు. పట్టణంలోని ఎంపిడివో కార్యాలయం ముందు జేపీఎస్, ఓపీఎస్‌లు చేపట్టిన సమ్మె నేటితో 14వ రోజుకు చేరగా గండ్ర సత్యనారాయణరావు మద్దతు పలికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జీఎస్సార్ మాట్లాడుతూ సమ్మె చేస్తున్న వారి సమస్యలను పరిష్కరించాల్సిన ప్రభుత్వ యంత్రాంగం వారిని బెదిరింపులకు గురి చేయటం పట్ల తీవ్రంగా ఖండించారు. సమ్మె చేస్తున్న వారు ఎటువంటి అధైర్యపడాల్సిన అవసరం లేదని, మీకు తెలంగాణ సమాజం అండగా ఉంటుందని పేర్కొన్నారు. బెదిరింపులకు గురి చేస్తే రానున్న రోజులలో తెలంగాణ ప్రభుత్వం తగు మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ దాట్ల శ్రీనివాస్, నాయకులు పిప్పాల రాజేందర్, అంబాల శ్రీనివాస్, విజయ్, రమేష్, రాజు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక

<u>*మొగుల్లపల్లి, మే11, ప్రభాతవార్త*</u>

జాతీయ స్థాయి షూటింగ్ బాల్ పోటీలకు మండలంలోని మొట్లపల్లి గ్రామానికి చెందిన డ్యాగ విజయ్, జంగా సుశాంత్ ఎంపికైనట్లు అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గుండెల్లి రాజయ్య తెలిపారు. ఈనెల 25, 26, 27 తేదీలలో ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో జరిగే జాతీయ స్థాయి క్రీడా పోటీలలో తెలంగాణ టీం తరపున పాల్గొనటం జరుగుతుందని వెల్లడించారు. ఎంపికైన క్రీడాకారులను నరహరి వెంకట్‌రెడ్డి, ఎస్‌ఎంసి చైర్మన్ ఆళ్ల గోపాల్‌రెడ్డిలు క్రీడాకారులకు ఆర్థిక సహాయం అందజేశారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ నరహరి పద్మావెంకట్‌రెడ్డి పాల్గొన్నారు.

## వదూవరులను ఆశీర్వదించిన ఉషాదయాకర్

<u>*రాయపర్తి, మే 11, ప్రభాతవార్త*</u>

మండలంలోని కేశవపురం జాగ్యనాయక్‌తండా గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు భూక్య శంకర్ కూతురు శ్రావణి- శివశంకర్ మైలారం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు గూడెల్లి యాకయ్య కూతురు స్వప్న-భాస్కర్‌ల వివాహం గురువారం ఉప్పరపల్లి క్రాస్‌రోడ్డులో సత్యం గార్డెన్‌లో జరగగా వివాహ వేడుకలో ఎర్రబెల్లి దయాకకర్‌రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సతీమణి ఎర్రబెల్లి ఉషాదయాకర్‌రావు పాల్గొని నూతన వదూవరులను ఆశీర్వదించారు. జడ్పిటిసి రంగుకుమార్‌గౌడ్, తదితరులున్నారు.

## వెల్ఫేర్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ విద్యార్హత విషయంలో అసంబద్ధమైన, అశాస్త్రీయమైన పద్ధతి

**- తీవ్రంగా స్పందించిన సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్- బీఎంఎస్)**

**- ఏబీకేఎంఎస్ కార్యదర్శి మాధవ్‌నాయక్**

<u>*కొత్తగూడెం, మే 11 - ప్రభాతవార్త:*</u>

సింగరేణిలో ఇంటర్నల్ వెల్ఫేర్ ఆఫీసర్ రిక్రూట్‌మెంట్ విద్యార్హత విషయంలో అసంబద్ధమైన, అశాస్త్రీయమైన పద్ధతి అని సింగరేణి కోల్‌హైన్స్ కార్మిక సంఘ్ (ఏబీకేఎంఎస్ - బీఎంఎస్) తీవ్రంగా స్పందించింది. సింగరేణిలో వెల్ఫేర్ ఆఫీసర్ నియామకంలో అంతర్గత అభ్యర్థులకు బాహ్య అభ్యర్థులకు విద్యార్హతలలో వివక్షత చూపిస్తున్నారని, ఎంబీఏ పట్టా కలిగిన బాహ్య అభ్యర్థులు ఈ పోస్టులకు అర్హత కానీ అదే ఎంబీఏ పట్టా కలిగిన అంతర్గత అభ్యర్థులు



అనర్హులుగా పేర్కొనడం శోచనీయమని అన్నారు. సర్క్యులర్ నంబర్ 1.3.2023న అంతర్గత అభ్యర్థులకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ నెల 21న పరీక్ష నిర్వహించుట హాల్ టిక్కెట్ జారీ చేశారని, అయితే ఎంఏబీ పట్టా కలిగిన అభ్యర్థులకు హాల్ టిక్కెట్ నిరాకరించారు. ఈ సందర్భంగా స్థానిక బీఎంఎస్ కార్యాలయంలో ఎంబీఏ హెచ్‌ఆర్‌ఎం ఇంటర్నల్ అభ్యర్థులతోని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏబీకేఎంఎస్ కార్యదర్శి పి.మాధవ్ ణాయక్, ఎస్సీ ఎంకేఎస్ ప్రధాన కార్యదర్శి టీఎస్ పవన్‌కుమార్, కేంద్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభాకర్‌రావులు మాట్లాడుతూ... ఈ విషయంలోసింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ బీఎంఎస్, డైరెక్టర్ పాను కలిశామని, 5.5.2023 నాడు సీఎండీ శ్రీధర్ సింగరేణి సంచాలకులందరికీ లెటర్ ద్వారా ఈ అసంబద్ధమైన, అశాస్త్రీయమైన పద్ధతి ద్వారా అంతర్గత అభ్యర్థులపై వివక్షను వెంటనే సరిదిద్ది అంతర్గత అభ్యర్థులకు అవకాశం కల్పించకపోవడం బీఎంఎస్ ఆధ్వర్యంలో న్యాయ పోరాటానికి సైతం వెనుకాడేది లేదని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అంతర్గత వెల్ఫేర్ ఆఫీసర్స్ నియామకాల్లో 2015 నోటిఫికేషన్‌లో ఎంబీఏ (హెచ్‌ఆర్‌ఎం) అభ్యర్థులకు అవకావం కల్పించారు. కావున ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం అంతర్గత అభ్యర్థులకు అన్యాయం చేయకుండా ఈ రకమైనటువంటి వివక్షకు గురి చేయకండా ఇలాంటి అసంబద్ధమైన ఆ శాస్రీనతయమైన నిర్ణయాల వల్ల అభ్యర్థులకు నష్టం జరుగుతుందని, వెను వెంటనే ఎంబీఏ హెచ్‌ఆర్‌ఎం అభ్యర్థులకు హాల్ టిక్కెట్లు జారీ చేయాల్సిందిగా వారు డిమాండ్ చేశారు.

## ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వం: చీఫ్‌విప్

<u>*ప్రభాతవార్తప్రతిధి- హన్మకొండ:*</u>

ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను అందుతుందని ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. గురువారం హన్మకొండ వడ్డేపల్లిలోని పింగిళి ప్రభుత్వ మహిళా డిగ్రీ, పీజీ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరం అడ్మిషన్ల యొక్క కళాశాల గోడ పత్రికను కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ.బత్తిని చంద్రమౌళి ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ప్రభుత్వ చీఫ్‌విప్ పశ్చిమ ఎమ్మెల్యే దాస్కయం వినయ్‌భాస్కర్ పాల్గొని ఆవిష్కరించారు. అనంతరం చీఫ్‌విప్ మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలకు విద్యార్థులు మొదటి ప్రాధాన్యతను ఇచ్చి ప్రభుత్వ కళాశాలలోనే చేరాలని తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత ప్రభుత్వ కళాశాలలోనే నాణ్యమైన విద్యను బిఆర్ఎస్ ప్రభుత్వం అందుతుందని పశ్చిమ ఎమ్మెల్యే, ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ పింగిళి ప్రభుత్వ కళాశాలలను కార్పొరేట్ కళాశాలగా తీర్చిదిద్ది, నిపుణులైన అధ్యాపకులచే బోధించడం జరుగుతుందని, పింగిళి కళాశాలలోనే కాకుండవా ప్రభుత్వ కళాశాలలో విద్యార్థులకు అన్ని రకాల మౌళిక వసతులు కల్పిస్తున్నామన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డా.సుహాసిని, కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్ డా.రామకృష్ణారెడ్డి, అకాడమిక్ కోఆర్డినేటర్ డా.పార్వతి, అడీషనల్ కంట్రోలర్ డా.రేణుక, శిరీష, కళాశాల లైబ్రరి ఇంచార్జి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.



## ఖబడ్దార్ రేవంత్‌రెడ్డి... మాట జాగ్రత్త

<u>*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*</u>



ఖబడ్డార్ రేవంత్‌రెడ్డి, నోరు, మాట జాగ్రత్త అని అందరినీ గౌరవించే వారు యాదవులని అఖిల భారత యాదవ మహాసభ ఉమ్మడి వరంగల్ జిల్లా గిరబోయిన రాజయ్య యాదవ్ అన్నారు. యాదవుల జోలికొస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌పై రేవంత్‌రెడ్డి వాఖ్యలను ఖండిస్తూ కూడా చైర్మన్ సంగంరెడ్డి సుందర్‌రాజ్‌యాదవ్ నివాసంలో గురువారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పెండ పిసకడం అంటూ మా జాతిని అవమానిస్తున్నావని, పెండ పిసకడం అనడం మా కుల వృత్తిని అవమానించడమే అన్నారు. మా మంత్రిని, మా జాతిని కించపరిచేలా మాట్లాడిన రేవంత్‌రెడ్డి ఖబడర్దార్ అని సూచించారు. వెంటనే యాదవ కులస్తులకు రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కూడా చైర్మన్ సంగంరెడ్డి సుదర్‌రాజ్‌యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ వరంగల్ జిల్లాఅధ్యక్షులు ఆశలపల్లి సర్పంచ్ కిశోర్‌యాదవ్, జనగాం జిల్లా అధ్యక్షులు సిద్దిరాజ్‌యాదవ్, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎల్లావుల కుమార్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులకు తిరిగి పనిలోకి తీసుకోవాలి

<u>*ప్రభాతవార్తప్రతినిధి- హన్మకొండ:*</u>

కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తూ పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను అక్రమంగా తొలగించిన కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని, డా.బాబాసాహెచ్ అంబేద్కర్ విగ్రహానికి కార్మికులు నిరసనగా వినతిపత్రం అందించారు. విశ్వేశ్వర సర్వీస్ స్టేషన్ హిందుస్థాన్ పెట్రోలియం లస్కర్ బజార్ హనుమకొండలోని పెట్రోల్‌బంక్‌లో గత 30 సంవత్సరాల పైబడి పనిచేస్తున్న కార్మికులను ముందస్తు సమాచారం ఇవ్వకుండా అకస్మాత్తుగా 5, రోజుల క్రితం కార్మికులను పని నుండి తొలగించడంతో తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియకు తొలగించిన కార్మికుల ఆధ్వర్యంలో 11 గంటలకు హనుమకొండలోని అంబేద్కర్ సెంటర్లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్



విగ్రహానికి తొలగించిన కార్మికుల్ని తిరిగి పనిలోకి తీసుకోవాలని సిఐటియు, కార్మికులచే వినతి పత్రం అందజేసి నిరసన ధర్నా కార్యక్రమం చేపట్టారు. అనంతరం సిఐటియు హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు వేల్పుల సారంగపాణి, పెట్రోల్‌బంక్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద వ్యాస నారాయణ మాట్లాడుతూ గత 30 సంవత్సరాల నుండి పెట్రోల్ బంకులో పనిచేస్తున్న కార్మికులను యాజమాన్యం వారు ముందస్తు సమాచారం ఇవ్వకుండా లీజు పేరు మీద అక్రమంగా 20మంది కార్మికులను పని నుండి తొలగించడం అన్యాయమని గత ఐదు రోజుల నుండి కార్మికులను తిరిగి పనిలోకి తీసుకోవాలని నిరసన కార్యక్రమాలు చేస్తున్న తీసుకొని పోగా బయటి నుండి కొత్త వ్యక్తులను తీసుకొని వచ్చి కార్మికులను పోటీగా యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగలో తొక్కుతూ యాజమాన్యం వారు చర్చలకు రాకపోవడం ఇప్పటికైనా సంబంధిత లేబర్ అధికారులు హిందుస్థాన్ పెట్రోలియం అధికారులు స్పందించాలని లేకుంటే ఈ పోరాటాలు మరింత వికృతం చేస్తామని వారు హెచ్చరించారు. యూనియన్ ప్రధాన కార్యదర్శి మంద యాకనారాయణ, కే.కొమురయ్య, బుర్ర గోవర్ధన్, కే.దయానంద్, కే.శ్రీనివాస్, బి.సతీషన తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగ ఆదర్శ వివాహాలు అభినందనీయం

**- టీవీపీఎస్ ఆధ్వర్యంలో ఈ నెల 13న ఆదర్శ వివాహాలకు ఎమ్మెల్యేకు ఆహ్వానం**

*కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:*

దివ్యాంగ ఆదర్శ వివాహాలు అభినందనీయమని కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు అన్నారు. తెలంగాణ విభిన్న ప్రతిభా వంతుల సంఘం ఆధ్వర్యంలో ఈనెల 13వ తేదీన కొత్తగూడెం బాబూక్యాంప్ రామాలయంలో దివ్యాంగులు అయిన సతీష్‌ను సకలాంగులైన శిల్పతో జరిగే ఆదర్శ వివాహానికి సంబంధించిన ఆహ్వాన పత్రికలను గురువారం పాత పాల్వంచలోని



ఎమ్మెల్యే నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి అందించారు. సమాజంలోని అతనయంత దయనీయంగా ఉన్న దివానయంగులకు ప్రతీ ఒక్కరూ తోడుగా నిలవాలని, దివ్యాంగులను సైతం వారి మనస్సును అర్థం చేసుకొని వివాహం చేసుకునే ఆదర్శ యువతీ, యువకులను ఆయన అభినందించారు. ఇలాంటి వివాహాలకు సమాజంలో ప్రతీ ఒక్కరూ అండగా నిలబడి ప్రోత్సహించాలని అన్నారు. అనంతరం సంఘ వ్యవస్థాపక అధ్యక్షుడు సతీష్ మాట్లాడుతూ... సంఘం ఆధ్వర్యంలో ఇప్పటి వరకు సుమారు 12 జంటలకు వివాహాలను అంగరంగ వైభవంగా పెద్దలందరి ఆశీర్వచనాలతో నిర్వహించామని, వారందరూ ఆరోగ్యవంతమైన పిల్లాపాపలతో సమాజంలో ఆత్మగౌరవంగా జీవిస్తున్నారని, ఇలాంటి కార్యక్రమాలకు సహాయ సహకారాలు అందిస్తున్న వారందరికీ హృదయకపూర్వకంగా ధన్యవాదాలు తెలిపారు.




## వేసవి శిక్షణా శిబిరం ప్రారంభం

*కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:*



రుద్రంపూర్ ప్రొఫెసర్ జయశంకర్ గ్రౌండ్‌లో సమ్మర్ క్యాంపును ఏరియా జీఎం జకనకం రమేష్ ఆదేశాల మేరకు పర్యవేక్షించారు. సింగరేణి వ్యాప్తంగా నిర్వహణలో భాగంగా కొత్తగూడెం ఏరియాలో కూడా ఉద్యోగస్తుల పిల్లలతో పాటు ఓసీ ప్రభావిత ప్రాంతాలు గ్రామాల పిల్లలు కూడా అథ్లెటిక్స్, హాకీ, వాలీబాల్, రుద్రంపూర్ గ్రౌండ్‌లో, 3 ఇంక్లైన్‌లో కిక్‌బాకినసంగ్, సాధన గ్రౌండ్‌లో ఫుట్‌బాల్ కోచ్‌లు రాము, నాగేందర్, కాసు హుస్సేన్‌లు శిక్షణ ఇస్తున్నారు. ఇందులో భాగంగా ఈ శిబిరాలను టీబీజీకేఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు ఎండఈ రజాక్, స్పోర్ట్స్ సెక్రటరీ అజయ్‌లు పిల్లలతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో కో ఆర్డినేటర్ శేఖర్, రాజు, వినయ్, మోహన్‌రెడ్డి, హానోకురాజు, సుంకర శ్రీనివాస్, అంతుడుపుల శివ, నాగభూషణం, లక్ష్మణ్, కవిరాజు, రవి, అభిలాష్ పాల్గొన్నారు.

## ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్‌ను సీఎం చేయడమే ధ్యేయంగా పనిచేస్తాం

**- ప్రమాణ స్వీకారినిక బెహెన్ మాయావతిని ఆహ్వానిస్తాం**

**- బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్**

*కొత్తగూడెం, మే 11 - ప్రభాతవార్త:*



రాష్ట్ర రాజకీయాల్లో పెను మార్పులు జరగబోతున్నాయని బీఎస్పీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. గురువారం హైదరాబాద్‌లోని బీఎస్పీ చీఫ్ ప్రవీన్‌కుమార్‌ను ఆయన స్వగృహంలో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ నెల 7వ తేదీన హైదరాబాద్‌లోని సరూర్‌నగర్‌లో జరిగిన బహిరంగ సభలో పార్టీ జాతీయ అధ్యక్షురాలు మాయావతి ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్‌ను సీఎం అభ్యర్థిగా ప్రకటించడం ద్వారా బీఎస్పీ పార్టీ ఎన్నికలకు పూర్తిస్థాయిలో సన్నద్ధమైందనే విషయాన్ని తేల్చిచెప్పిందని అన్నారు. ఇక తాడోపేడో తేల్చుకోవడమే మిగిలిందని అన్నారు. తెలంగాణ భరోసా మహాసేభతో రాష్ట్రంలో అన్ని పార్టీల కంటే ముందుగా ఎన్నికల శంఖారావాన్ని పూరించడమే కాకుండా సీఎం అభ్యర్థిని కూడా ప్రకటించిన ఘనత బీఎస్పీకే దక్కుతుందని అన్నారు. తెలంగాణలో జరుగుతున్న రాక్షస పాలనకు త్వరలో చరమగీతం పాడటం జరుగుతుందని అన్నారు. మాజీ ఐపీఎస్ అధికారిగా, బీఎస్పీ రాష్ట్ర చీఫ్‌గా, సీఎం అభ్యర్థిగా డాక్టర్ ఆర్ఎస్ ప్రవీన్‌కుమార్ సూచనలు, సలహాలు పాటిస్తూ పార్టీని మరింత బలోపేతం చేసానతమని అన్నారు. ఈ కార్యక్రమంలో రఘు, ధనుంజయ్, కనగాల ధనుష్ పాల్గొన్నారు.

## నంబర్ ప్లేట్లు లేని, నంబర్లు ప్లేట్లు సరిగా లేని వాహనాలపై స్పెషల్ డ్రైవ్

**- పాల్గొన్న డీఎస్పీ రెహమాన్**

*కొత్తగూడెం క్రైం, మే 11 - ప్రభాతవార్త:*



జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ ఆదేశాల మేరకు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ కొత్తగూడెం సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నంబర్ ప్లేట్లు లేకుండా, వాహనాలకు సరిగా నంబర్ ప్లేట్లు కనపడకుండా తిరిగే వాహనదారులపై స్పెషల్ డ్రైవ్ చేపట్టాలని సబ్ డివిజన్ పోలీస్ అధికారులకు సూచించారు. ఇందులో భాగంగానే డీఎస్పీ నేతృత్వంలో సబ్ డివిజన్‌లోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పోలీస్ అధికారులు వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆటో డ్రైవర్లతో డీఎస్పీ మాట్లాడారు. ఆటో డ్రైవర్లందరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఆటోలో ప్రయాణించే వాహనదారులతో మర్యాదగా ప్రవర్తించాలని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై సమాచారం తెలిస్తే వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని కోరారు. ఆటో డ్రైవర్ల అందరూ ఆటోలకు నంబర్ ప్లేట్లు సరిగా ఉండేలా చూసుకోవాలని, అదే విధంగా టాప్ నంబర్లు, డ్రైవర్ సీట్ వెనుక డ్రైవర్ పేరు, ఫోన్ నంబర్, చిరునామాతో వెనుక కూర్చున్న ప్రయాణీకులకు కనిపించే విధంగా ఒక బోర్డును ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. సబ్ డివిజన్ పరిధిలో చేపట్టిన వాహన తనిఖీల్లో భాగంగా ఈ రోజు 541 ఆటోలను తనిఖీ చేసి వారికి రెండు రోజులు సమయాన్ని ఇచ్చి వదిలేయడం జరిగిందని వెల్లడించారు. నంబర్ ప్లేట్లు లేని 53 ద్విచక్రవాహనాలను సీజఖ్ చేయడం జరిగిందని తెలిపారు.

## శ్రీచైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం

*పాల్వంచ, మే 11 - ప్రభాతవార్త:*

పదవ తరగతి ఫలితాల్లో పాల్వంచ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు హవా కొనసాగించారు. పాల్వంచ పట్టణానికి చెందిన కాంట్రాక్టర్స్ కాలనీలోని శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్ష ఫలితాల్లో అద్భుత ప్రతిభ కనపర్చి మంచి ఫలితాలు సాధించారు. ప్రిన్సిపాల్ ఇస్మాయిల్ వారిని ప్రత్యేకంగా అభినందించారు. మంచి గ్రేడ్ పాయింట్లు సాధించి తమ పాఠశాలకు మంచిపేరు తీసుకొచ్చిన విద్యార్థులను అభినందించారు. డీన్ నాగేశ్వరరావు, పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ ఎవిద్య, డీజీఎం చేతన్, ఆర్ఐ జయప్రకాష్, హైస్కూల్ కో ఆర్డినేటర్ కృష్ణారావులు ప్రత్యేకంగా అభినందించారు.



## శ్రీశ్రీశ్రీ సుందర షిరిడీ సాయిబాబా పుష్కర వార్షిక మహోత్సవం

*కొత్తగూడెం టౌన్, మే 11 - ప్రభాతవార్త:*

మున్సిపాలిటీ పరిధిలోని ప్యూన్‌బస్తీ సాయినగర్‌లో శ్రీశ్రీశ్రీ సుందర షిరిడీ సాయిబాబా వారి పుష్కర వార్షిక మహోత్సవాన్ని ఈ నెల 12 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్నారు. ఇందులో భాగంగా సకల భక్తవత్సలుడు, సకల దేవతా స్వరూపుడు, భక్తాబీష్టవరదకు జ్ఞాన ప్రధాత జీవకోటి గురువు అయిన సద్గురు సాయినాథుడు మన ప్రాంతంలో సుప్రతిష్టతుడు అయి సకల భక్తుల కోరికలను నెరవేర్చే స్వామివారి వార్షిక మహోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. శ్రీమాన్ ప్రతాపురం పవన్ కుమారాచార్యులు యాజ్ఞిక నేతృత్వంలో త్రయాహ్నిక దీక్షగా శ్రీమాన్ రామాయణం ప్రవీన్ కుమార్ అర్చక ఆచార్యుల ప్రత్యక్ష పర్యవేక్షణలో అత్యంత వైభవోపేతంగా నిర్వహించబడుతుందని, భక్తులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# అడవుల సంరక్షణ బాధ్యత అందరిది

**-రూ.23లక్షలతో డీఆర్‌వో క్వార్టర్ ప్రారంభం**

**-అటవీశాఖ పీసీపీఎఫ్ గోబ్రియల్**

*ములకలపల్లి, మే 11 ప్రభాతవార్త :*




అడవుల సంరక్షణ బాధ్యత అందరిదని అటవీశాఖ పీసీసీఎఫ్ గోబ్రియల్ అన్నారు. గురువారం మండల పర్యటనకు వచ్చిన ఆయన రూ.23లక్షలతో నూతనంగా నిర్మించిన డీఆర్‌వో కార్యాలయ భవనాన్ని ప్రారంభించారు. ముందుగా కమలాపురం బీట్‌లో 45 హెక్టార్లలో పెంచిన ప్లాంటేషన్‌ను అటవీశాఖ అధికారులతో కలిసి సందర్శించి నిర్వహణను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అడవుల సంరక్షణ చేయడం ప్రతిఒక్కరి బాధ్యత అని అడవులతో పాటు అందులో వన్యప్రాణులను కూడా కాపాడుకోవాలన్నారు. వన్యప్రాణులను వేటాడే సంస్కృుతిని మానుకోవాలని, వన్యప్రాణులను వేటాడితే కఠినమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోడు భూముల పేరుతో అడవులను నరికినా వారిపై చర్యలు ఉంటాయన్నారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం పోడు నరకవద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు సర్కిల్ సీసీఎఫ్ బీమా నాయక్, జిల్లా ఫారెస్టు అధికారి లక్ష్మణ్ రంజిత్‌నాయక్, డీఎఫ్‌వో తిరుమలరావు, ఎఫ్ఆర్‌వో రవికిరణ్, డీఆర్‌వో రాము, ఎఫ్‌బీవోలు, బేస్ క్యాంప్, అటవీ సిబ్బంది పాల్గొన్నారు.






# దుమ్ముగూడెంలో గాలిదుమారం

**-చిన్నబండిరేవు గ్రామసమీపంలో భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై నేలకొరిగిన భారీవృక్షం**

**-రెండు గంటల పాటు రాకపోకలకు అంతరాయం**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

దుమ్ముగూడెం మండలంలో గురువారం సాయంత్రం అకస్మాత్తుగా వచ్చిన గాలి దుమారానికి చిన్నబండిరేవు పర్ణశాల గ్రామాల మధ్య భద్రాచలం - చర్ల ప్రధాన రహదారిపై భారీ వర్షం నేలకొరిగింది. దీంతో ప్రధాన రహదారిపై సుమారు 2 గంటల పాటు రాకపోకలు నిలిచిపోయాయి. అకస్మాత్తుగా వీచిన గాలి వర్షాల వలన పర్ణశాల, సీతానగరం, బండిరేవు తదితర గ్రామాలలో పలు రేకుల షెడ్‌లు నిలిచిపోయాయి. ప్రధాన రహదారిపై పడిన వృక్షాన్ని స్థానికుల సహాయంతో తొలగించడంతో తిరిగి రాకపోకలు కొనసాగాయి.





## గిరిజనేతరులకు భూముల క్రయ విక్రయాలు నిలుపుదల చేయాలి

**-ఆదివాసీ సంక్షేమ పరిషత్**

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*



దుమ్ముగూడెం మండలంలోని నడికుడి గ్రామశివారులో ఉన్న కాళీమాత గుడి ప్రాంగణం వద్ద కొంతమంది గిరిజనేతరుల క్రయకు గురవుతున్న భూములపై అధికారులు చర్యలు చేపట్టాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ డివిజన్ అధ్యక్షుడు సోందె మల్లుదొర డిమాండ్ చేశారు. గిరిజనేతరులు క్రయం చేసిన భూముల వద్ద గురువారం ఏఎస్‌పీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేస్తూ ఏజెన్సీలోని చట్టాలకు విరుద్ధంగా భూములు క్రయవిక్రయాలు జరుగుతున్నాయని, దీనిపై దుమ్ముగూడెం మండల రెవెన్యూ అధికారులు చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కాకరాంబాబు, కుర్సం మోహన్, సోంది శ్రీను, జగిడి రమేష్, వీరబాబు, నారాయణ, నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

*దుమ్ముగూడెం, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని గంగోలు గ్రామానికి చెందిన కుశిని విమలాకర్ (42)అనే వ్యక్తి బుధవారం రాత్రి జరిగిన టూ విలర్ ప్రమాదంలో మృతిచెందాడు. మృతుని భార్య దుమ్ముగూడెం పోలీసు స్టేషన్‌లో గురువారం ఇచ్చిన ఫిర్యాదులోని వివరాలు ఇలా ఉన్నాయి. తన భర్త విమలాకర్ ద్విచక్రవాహనంపై వెనుక కూర్చోగా కొడుకు వినయ్ ద్విచక్ర వాహనాన్ని నడుపుతూ దుమ్ముగూడెం మండలం ఆంధ్రకేసరి నగర్ గ్రామసమీపంలో పెట్రోల్ బంక్ వద్దకు పెట్రోల్ కోసమని వెళ్తుండగా ఆంధ్రకేసరి నగర్ గ్రామశివారులోని మూలమలుపు వద్ద మోటారు సైకిల్ అదుపు తప్పి కింద పడిపోగా రోడ్డు పక్కనే ఉన్న మైలు రాయిని ఢీ కొట్టగా వెనుకాల కూర్చున్న తన భర్త విమలాకర్‌కు తీవ్ర రక్తగాయాలు అవ్వగా చికిత్స నిమిత్తం భద్రాచలం తీసుకెళ్ళగా మృతిచెందాడని ఫిర్యాదులో పేర్కొంది. కేవలం తన కుమారుడు టూ విలర్‌ను నిర్లక్ష్యంగా నడపడం వల్లనే ఈ ప్రమాదం సంబవించిందని మృతుడి భార్య ఫిర్యాదులో పేర్కొంది. దీంతో దుమ్ముగూడెం ఎస్సై రవికుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## లయన్స్ క్లబ్ భద్రాచలం ద్వారా ఆర్థిక సహాయం

*భద్రాచలంఅర్బన్, ప్రభాతవార్త:*



భద్రాచలంలోని రాజుపేట కాలనీలో నివాసముంటున్న పాపారావు, రమాదేవి దంపతులకు ఆదివారం వారి ఇంట్లో గ్యాస్‌లీక్ అయ్యి అగ్ని ప్రమాదం సంభవించింది. ఇద్దరిని మోహనరావు హాస్పిటల్ ఐసీయూలో ఉంచి ట్రీట్మెంట్ ఇస్తున్నారు. చాలా నిరుపేదలైన ఈ దంపతులు లయన్స్ క్లబ్‌ను సహాయం అభ్యర్థించారు. ఈ సందర్భంగా లయన్స్ క్లబ్ సభ్యులు, రెడ్ క్రాస్ సభ్యులు స్పందించి రూ.46వేలు ఆర్థిక సహాయాన్ని దంపతులకు ఆదివారం హాస్పిటల్‌లో అందజేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యులు వేగి సూర్యనారాయణ, శివశంకర్ నాయుడు, జి.శంకర్‌రావు, భూపతిరావు, పూర్ణచందర్‌రావు, పి.దేశప్ప, బి.వెంకటరెడ్డి, బి.రంగారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, సిద్ధా రెడ్డి, బి.కృష్ణయ్య, ఎల్ఐసీ సత్యనారాయణ, సీహెచ్.రామలింగేశ్వరరావు, జక్కం ప్రసాద్, డి.జానకిరామ్, బి.కృష్ణయ్య, ఏ.నరసింహచారి, కె.వెంకట్‌రెడ్డి, పి.వాసు, ఎస్.శ్రీనివాస్, డాక్టర్ చావా లక్ష్మినారాయణ, వై.వెంకటేష్, గోపినాథ్‌రెడ్డి, బి.రామకృష్ణ తదితరులు వారివంతు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా సూర్యనారాయణ మాట్లాడుతూ.. పేదలకు సహాయం చేయడంలో లయన్స్ క్లబ్ ముందు ఉంటుందని తెలియజేశారు.

## సాయి మందిరంలో మాగంటి సూర్యం జ్ఞాపకార్థంగా మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ

*భద్రాచలం కల్చరల్ ప్రభాతవార్త:*



భద్రాచలం జూనియర్ కళాశాల సెంటర్‌లో ఉన్న శ్రీ సాయిబాబా వారి మందిరంలో గురువారం బాబా వారికి అభిషేకం, అర్చనలు చేశారు. స్వర్ణ ఆభరణాలు ధరింపజేసి హారతి కార్యక్రమం జరిగిందని ఆలయ అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణమూర్తి తెలిపారు. శ్రీ సాయిబాబా ఆలయ మాజీ అధ్యక్షులు లిటిల్ ఫ్లవర్స్ విద్యాసంస్థల మాజీ చైర్మన్ మాగంటి సూర్యం జ్ఞాపకార్థంగా వారి కుటుంబ సభ్యులు గురువారం సందర్భంగా వేసవికాలం వలన ఆలయానికి విచ్చేసిన భక్తులకు చల్లని మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు. అదేవిధంగా నెల్లిపాకబంజర్ వాస్తవ్యులు విశ్వరూపచారి, సత్యగౌరీచంద్రల కుమారుడు మల్లెం ధన్విత్ పుట్టినరోజు సందర్భంగా అన్నదానం నిమిత్తం రూ.18వేల విరాళాన్ని అందించినట్లు అధ్యక్షులు తుమ్మలపల్లి సత్యనారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## బూత్ లెవెలలో ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలి

**-రాజకీయ పార్టీల నాయకులకు సూచించిన ఆర్డీవో రత్నకళ్యాణి**

*భద్రాచలం, ప్రభాతవార్త :*



భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో గురువారం మధ్యాహ్నాం 3 గంటల సమయానికి ఆర్డివో రత్నకళ్యాణి ఆధ్వర్యంలో భద్రాచలం రాజకీయ పార్టీ నాయకులతో ప్రత్యేక సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మాట్లాడుతూ .. ఒకే కుటుంబంలో 6 ఓటర్ల కన్నా ఎక్కువ ఉంటే 8ఏ ఫారం ద్వారా మార్పుట కొరకు, పాత పోలింగ్ బూత్‌ల స్థానంలో కొత్త పోలింగ్ బూత్‌ల ఏర్పాటు గురించి చర్చించారు. నియోజకవర్గ స్థాయిలో బూత్ లెవెల్ ఏజెంట్స్ నియామకం చేసి ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చూడాలని అన్ని రాజకీయ పార్టీల నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్‌యాదవ్ పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లికి ఘనంగా సువర్ణ పుష్పార్చన

*పాల్వంచ టౌన్, మే 11 - ప్రభాతవార్త:*

పాల్వంచ మండలం కేశవాపురం - జగన్నాథపురం గ్రామంలో వెలిసిన శ్రీశ్రీశ్రీ పెద్దమ్మతల్లి ఆలయంలో గురువారం అమ్మవారికి 108 సువర్ణ పుష్పార్చనను వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా అమ్మవారికి హారతి, మంత్రపుష్పం, నివేదన తదితర ప్రత్యేక పూజలు అర్చకులచే నిర్వహించారు. అనంతరం భక్తులు అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఆలయ ధర్మకర్తల మండలి అధ్యక్షుడు మహిపతి రామలింగం, ధర్మకర్తలు చింతా నాగరాజు, గంధం వెగళరావులు పాల్గొన్నారు. ఈ నెల 18వ తేదీన ఆలయంలో రుద్రహోమం నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో తెలిపారు. పూర్తి వివరాలకు 9866923261, 6303408458 నంబర్‌కు సంప్రదించాలని కోరారు.



# కాటి కాపరుల ఆధ్వర్యంలో అన్నదానం, పండ్లు పంపిణీ



ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:
వంశపారంపర్యంగా శవాలకు అంత్యక్రియలు నిర్వహిస్తూ జీవనంగడుపుతూ, సొంత ఇళ్లు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నామని అర్హులైన కాటి కాపరులకు ప్రభుత్వం డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు చేయించాలని కాటికాపరి జాంబవంతుడు సొసైటీ ప్రధాన కార్యదర్శి చెరుకుపల్లి బాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం నగరంలోని త్రి టౌన్ ప్రాంతంలో ఉన్న కన్యకాపరమేశ్వరి ఆలయం ఎదురుగా భిక్షాటన చేసే వృద్ధులకు గురువారం అన్నదానం మరియు పండ్లు, పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బాలు మాట్లాడుతూ ఖమ్మం నగరంలో వైకుంఠ దామాలలో పనిచేస్తున్న కాటి కాపరులకు సొంత ఇల్లు లేక అద్దె ఇళ్లలో ఉంటున్నామని, అద్దె ఇంటి ఓనర్లు శవాలకు అంత్యక్రియలు చేసే మాకు ఇళ్లు అద్దెకు ఇవ్వడం లేదని ఆరోపించారు. కరోనా సమయంలో కూడా అప్పటి మున్సిపల్ కమిషనర్ ఆదేశాల మేరకు కరోనాతో మృతి చెందిన అనాథ శవాలకు ప్రాణాలకు తెగించి మరీ అంత్యక్రియలు నిర్వహించామని అన్నారు. ఆ సమయంలో కాటికాపరులు ఒకరో ఇద్దరు ప్రాణాలను సైతం కోల్పోవడంతో మరి కొందరు కరోనా మహమ్మారి బారిన పడ్డారని ఆవేధన వ్యక్తం చేశారు. ఆ శ్రమను గుర్తించి సీఎం కేసీఆర్, పురపాలక శాఖ మాత్యులు కేటీఆర్, జిల్లా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్‌లు మా మొర ఆలకించి డబుల్ బెడ్ రూం ఇళ్లు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కార్పొరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ, జిల్లా కలెక్టర్ విపి. గౌతమ్‌లు అర్హులైన కాటి కాపర్లకు డబుల్ బెడ్ రూం ఇళ్లు మంజూరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంది వేణు, సైదులు, కాశయ్య, పడిశాల వీరస్వామి, జి.చుక్కయ్య, ఏపూరి తరుణ్‌లు పాల్గొన్నారు.

# జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే రెగ్యులరైజ్ చేయాలి

## -సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా ఐఎఫ్‌టియు డిమాండ్




ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:
తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం 14 రోజులుగా సమ్మె చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా, భారత కార్మిక సంఘాల సమాఖ్య(ఐఎఫ్‌టియు) మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఎదుట ధర్నా సీపీఐ(ఎంఎల్) ప్రజాపంధా జిల్లా కార్యదర్శి గోక్‌నెపల్లి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి జి.రామయ్య జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ దీక్షా శిబిరాలను సందర్శించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్) ప్రజా పంధా జిల్లో కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వరరావు, ఐఎఫ్‌టియు కార్యదర్శి జి.రామయ్య, ఐఎఫ్‌టీయు జిల్లా ఉపాధ్యక్షులు కొయ్యల శ్రీనివాస్ మాట్లాడుతూ.. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తమను రెగ్యులర్ చేయాలని 14 రోజులుగా సమ్మె చేస్తుంటే స్పందించకపోవడం ప్రభుత్వ నియంతృత్వ వైఖరిని తెలియజేస్తుందన్నారు. సమ్మెను పరిష్కారం చేయకుండా యూనియన్‌లు పెట్టొద్దని, విధుల్లో చేరకుంటే సీరియస్ పరిణామాలు ఉంటాయని బెదిరించడం సిగ్గుచేటన్నారు. ఈ అదిరింపులు, బెదిరింపులు ప్రభుత్వ బరితెగింపుకు నిదర్శన మన్నారు. వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేస్తూ జీవో విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నావ న్నారు. గ్రామాల్లో ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో జయప్రదం చేయడంలో పాత్ర ఎనలేనిదని, గ్రామపంచాయతీ కార్యదర్శులు, తమ న్యాయమైన డిమాండ్ల కోసం చేస్తున్న నిరవధిక సమ్మెలకు సంపూర్ణ సంఘీభావం తెలియజేస్తున్నామన్నారు. తమ డిమాండ్లు సాధించేవరకు ఉద్యమాన్ని కొనసాగించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు, పిలుపునిస్తున్నారు.

# అకాల వర్షాలతో ఆగమవుతున్న రైతన్నలు

## -గాలి వాన బీభత్సం చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్ అంతరాయం



పినపాక ప్రభాతవార్త:
ఎన్నడు లేని విధంగా ఈ ఏడాది ఏప్రిల్, మే నెలలలో కురుస్తున్న అకాల వర్షాలతో రైతన్నలు ఆగమాగం అవుతున్నారు. మండల పరిధిలో గురువారం కురిసిన గాలి వాన సృష్టించిన బీభత్సానికి కళ్ళల్లో ఉన్న మిర్చి ధాన్యం పూర్తిగా తడిసిపోయి కొన్ని చోట్ల పంట కొట్టుకొనిపోయింది. విపరీతంగా వీచిన గాలికి రోడ్ల వెంబడి చెట్లు విద్యుత్ స్తంభాలు విరిగి విద్యుత్‌కి అంతరాయం కలిగింది. కుటుంబమంతా కష్టపడి పనిచేసి పంట చేతికి వచ్చే సమయంలో కురుస్తున్న అకాల వర్షాలకు పండించిన పంటను కాపాడుకోలేక రైతులు నానా అవస్థలు పడుతున్నారు. మండల పరిధిలో ఎక్కువగా వరి, మిర్చి పంటను పండిస్తున్న రైతులు మొదటి పంట అప్పటి భారీ వర్షాలతో ఆలస్యంగా వేయడంతో రెండో పంట సైతం ఆలస్యంగా వేయటం వలన ఏప్రిల్‌లో పూర్తి కావాల్సిన పంట మే నెలలో పూర్తికాలేక పోవడంతో అకాల వర్షాలకు పంటలు మొత్తం కళ్ళల్లో నాని వరదలకు ధాన్యం, మిర్చి కొట్టుకొని పోయి తీవ్ర నష్టం వాటిల్లింది. మిర్చి పంటలకు తెగుళ్లు వచ్చి సగం పంట నష్టపోయినప్పటికీ మిగిలిన పంటను కాపాడుకోలేక రైతులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. మార్కెట్‌లో మిర్చికి మంచి రేటు ఉన్నప్పటికీ అకాల వర్షంతో తడిసిన మిర్చి కొనడానికి వ్యాపారస్తులు ముందుకు రాకపోవడంతో చేసిన అప్పులు కూడా తీరక రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారు. మరో పక్క ధాన్యం పండించిన రైతులు గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు కళ్ళల్లో ఆరబెట్టుకోలేక అలాగని కాపాడుకోలేక తడిసిన ధాన్యానికి తక్కువ రేటుకి అమ్ముకోలేక ఎటో తెలియని పరిస్థితిలో కొట్టుమిటాడుతున్నారు. మొత్తం మీద ఈ సంవత్సరం కురుస్తున్న అకాల వర్షాలకు రైతులు పెట్టుబడి రాక మళ్లీ అప్పులు ఊబిలో కురుకొని పోవడం చూస్తే రైతుల పరిస్థితి ధైన్యంగా ఉంది. ఇలాంటి విపత్కర పరిస్థితులలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, అధికారులు రైతులు పండించిన, నష్టపోయిన పంటను క్షేత్రస్థాయిలో పరిశీలించి తగిన నష్టపరిహారాన్ని చెల్లించి తమను ఆదుకోవాలని రైతులు మొరపెట్టుకుంటున్నారు.






# మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను కలిసిన అధనపు డీపిఆర్ఓ

ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:



జిల్లా పౌరసంబంధాల అధికారి ఖమ్మం వారి కార్యాలయంలో సహాయపౌర సంబంధాల అధికారిగా పనిచేస్తున్న వల్లోజి శ్రీనివాసరావు అధనపు పౌర సంబంధాల అధికారిగా పదోన్నతి పొందిన సందర్భంగా గురువారం రాష్ట్ర రవాణాశాఖ మాత్యులు పువ్వాడ అజయ్ కుమార్‌ను మర్యాధపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ క్యాంపు కార్యాలయంలో ఆయన మంత్రి పువ్వాడను కలిసి పూల మొక్క అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వల్లోజు శ్రీనివాస్‌ను అభినందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కరోనా బాధిత కుటుంబానికి సింగరేణి రూ.15వేలు ఆర్థిక సహాయం

## -కృతజ్ఞతలు తెలిపిన మృతుడి భార్య

మణుగూరు రూరల్,మే 11 ప్రభాతవార్త:
సింగరేణి కాలరీస్ మణుగూరు ఏరియా సెక్యూరిటీ విభాగానికి అనుబంధంగా పని చేస్తున్న ప్రైవేట్ సెక్యూరిటీ గార్డ్ బొల్లెం శ్రీకాంత్ కరోనా సోకి మొదటి వేవ్‌లో చనిపోయాడు. మృతుడికి ఇద్దరు చిన్నారులు భార్య ఉన్నారు పేద కుటుంబం.ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న పర్మినెంట్ లేదా కాంట్రాక్ట్ కార్మికులు ఎవరైనా కరోనాతో చనిపోతే రూ.15లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని కేంద్రప్రభుత్వం ఆదేశాల మేరకు భాదిత కుటుంబానికి సింగరేణి మణుగూరు యాజమన్యం, ఏరియా అదికారులు గుర్తింపు సంఘం నాయకులు వి.ప్రభాకర్‌రావు సమక్షంలో భాదిత కుటంబానికి ఏరియా జిఎం.దుర్గం రామచందర్ చెక్ అందజేశారు. ఈ సందర్భంగా మృతుడి భార్య మాట్లాడుతూ.. అన్ని విదాలుగా అండదండలు అందించిన అదికారులకు,సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు.



# మధిర సీటు సీపీఎంకేనా...?

**పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్న రాష్ట్ర నాయకత్వం...**

**అధికార పార్టీతో పొత్తులో భాగంగా పావులు కదుపుతున్న కామ్రేడ్లు...**

**పొత్తు కుదిరితే లింగాల పరిస్థితి ఏమిటీ..?**

**అభ్యర్థిగా పాలడుగా...? కొమ్మునా..?**

**నియోజవర్గ వ్యాప్తంగా జోరుగా సాగుతున్న చర్చ....**




**చింతకాని, మే 10, ప్రభాతవార్త ః**
రాష్ట్ర రాజకీయాలకు ఖమ్మం భిన్నంగా ఉండడం ఒక ఎత్తు ఐతే ఖమ్మం జిల్లా మధిర అసెంబ్లీ నియోజకవర్గ మాత్రం ఇంకో ఎత్తు.... ఎందుకంటే పోరాటాలకు పురిటి గడ్డ నైజం నవాబులను ఎదురొడ్డి గెలిచి కమ్యూనిస్టులకు కంచుకోటగా ఈ నియోజకవర్గం అనేక పర్యాయాలు ప్రాతినిధ్యం వహించారు. ఇదే క్రమంలో ఈసారి సార్వత్రిక ఎన్నికల్లో మధిర నియోజకవర్గ అసెంబ్లీ స్థానం నుంచి సీపీఎం పార్టీ తన అభ్యర్థిని నిలబెట్టి గెలిపించుకునేందుకు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తుంది. సీపీఎం పార్టీ భారత రాష్ట్ర సమితి పార్టీలో పొత్తు పెట్టుకుని రాష్ట్రంలో తన స్థానాలను నిలబెట్టుకునేందుకు చాప కింద నీరుల ఇప్పటికే తన పార్టీ శ్రేణులను రంగంలోకి దించుతుంది. పొత్తులో మధిర నియోజకవర్గం అసెండ్లీ సీటు సీపీఎంకు కేటాయించాలని కేసీఆర్‌తో మంతనాలు జరుగుతున్నట్లు సమాచారం. అందుకు కేసీఆర్ కూడా మధిర సీటు ఇచ్చేందుకు అంగీకరించినట్లు ఆ పార్టీ వర్గాల్లో చర్చ మొదలైంది. ఇక్కడ సీపీఎం పార్టీ తన అభ్యర్థిని నిలబెట్టి గెలుకుకునేందుకు ఇప్పటి నుండే ఎత్తుగడతో జిల్లా రాష్ట్ర పార్టీలు తన పార్టీ శ్రేణులను అలర్ట్ చేస్తూ సభలు, సమావేశాలు నిర్వహిస్తూ క్యాడర్‌ను పనిలోకి దించుతుంద.ఇ దీనిని బట్టి చూస్తే సీపీఎం పార్టీ మధిర సీటును ఎట్టి పరిస్థితులోనూ వదులుకునే ప్రసక్తే లేదని తెలుస్తుంది. మధిరలో సీపీఎం గెలిచి పూర్వ వైభవం తెచ్చుకునేందుకు కసరత్తు చేస్తుంది. గత ఎన్నికలలో జరిగిన తప్పిదాన్ని మరల జరగకుండా పార్టీ మంచి వ్యక్తిని అభ్యర్థిగా దించేందుకు ఎవ్వరు ఉంటూ బాగుంటుందనే ఆలోచనతో ఇద్దరు ముగ్గురు పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం. రాష్ట్ర పార్టీ నుంచి పాలడుగు భాస్కర్ సీఐటీయు రాష్ట్ర బాద్యతలో ఉంటూ మధిర నియోజకవర్గ ప్రజలు ఏలా ఆదరిస్తారో... అనే ఆలోచనతో పాటు భారత రాష్ట్ర సమితి పార్టీతో పొత్తులు కలిస్తే ఏలాగైనా గెలుస్తామనే ధీమాతో భాస్కర్‌ను పార్టీ అధిష్టానం ఎంపిక చేసిన చేయవచ్చు. నియోజకవరగన ఓటర్లు పాలడుగుకు కు సీటు కేటాయిస్తే ఓట్ల బదలాయింపు సరిగ్గా జరుగుతుందా...? లేదా..? అనేది అంచనాకు రావాల్సి ఉంది. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా తిరిగి భట్టి విక్రమార్క ఈ నియోజకవర్గంలో నుండి పోటీ చేయించేందుకు కాంగ్రెస్ అధిష్టానం నుంచి ఎటువంటి అభ్యంతరం లేనందున తిరిగి భట్టి విక్రమార్క పోటీ చేయటం ఖాయంగా కనిపిస్తుంది. భట్టి విక్రమార్కతో కేసీఆర్‌కు మంచి సంబంధాలు ఉన్నాయని, ఒకవేళ సీపీఎం తన పార్టీ అభ్యర్థిని ఎక్కడ నుంచో తీసుకొచ్చి పోటీలో దింపితే ఈ ఓట్లు ఎక్కువ భాగం కాంగ్రెస్‌కు పడే అవకాశం ఏమైనా ఉంటుందా..? లేదా అనే చర్చకు ఆస్కారం కూడా లేకపోలేదు. పొత్తులు కుదరకపోతే ఈ సీటును భారత రాష్ట్ర సమితి నుంచి జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు టికెట్ ఆశిస్తున్నాడు. పొత్తులు కచ్చితంగా కలిస్తే కేసీఆర్ నిర్ణయాన్ని కాదనకుండా పార్టీ నిర్ణయంతో కట్టుబడి పని చేయవల్సి ఉంటుంది. ఈ నియోజకవర్గంలో ఇప్పటికే మూడు సార్లు గెలిచిన భట్టి విక్రమార్కను ఎదుర్కోవాలంటే ఎవ్వరికీ తెలియని స్థానికేతరుడైన పాలడుగు భాస్కర్‌ను ప్రజలు ఆదరిస్తారా...? లేదా...? అనే సందేహం కలగక పోదు. ఈ తరుణంలో పార్టీ భట్టిని ధీటుగా ఎదుర్కొనేందుకు స్థానికుడిగా ప్రజా సంబంధాలు కలిగిన వ్యక్తిగా బోనకల్ మండలం మాజీ ప్రజా ప్రతినిది, ఎంపీపీ, జడ్పీటీసీ పదవులలో పనిచేసిన కొమ్ము శ్రీనివాసరావు, మధిర అసెంబ్లీ సీపీఎం పార్టీ అభ్యర్థిగా టికెట్ ఆశించే అవకాశం లేకపోలేదు. స్థానిక నాయకుడు కావడం అందరితో కలిసి పోయే మనస్తత్వం కలిగి, భట్టి విక్రమార్క ప్రభుత్వ ఛీఫ్ విప్ డిప్యూటీ స్పీకర్ ఉన్న సమయంలో పార్టీ అభిప్రాయాలను సూటిగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్ళడం ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడంలో ప్రభుత్వ కార్యక్రమాల వేదికల మీద ప్రజాక్షేత్రంలోనూ తన వానిని వినిపించి ప్రజల మన్ననలను పొందిన వ్యక్తిగా పేరుంది. నా సంగతి తెలిసిందే... మధిర నియోజకవర్గ సీపీఎం పార్టీ అభ్యర్థిగా పోటీకి దించితే సులువుగా గెలవచ్చనే అభిప్రాయంతో కొమ్ము శ్రీనివాసరావుకు టీకెట్ ఇచ్చే అవకాశం పార్టీ రాష్ట్ర నాయకత్వం ఆలోచన చేస్తున్న సందర్భాలు లేకపోలేదు. ఇప్పటికే అధికారులలో ప్రజా ప్రతనిధులలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు మండలంలో అనేక గ్రామాలలో అనేక మంది కొమ్ము శ్రీనివాసరావును సీపీఎం పార్టీ మధిర అసెంబ్లీ స్థానం నుంచి పోటీ చేయిస్తే గెలుస్తాడనే చర్చ తీవ్రంగా జరుగుతుంది. ఏది ఏమైనా పొత్తులలో భాగంగా సీపీఎం పార్టీ మధిర సీటును వదులుకునే ప్రసక్తే లేకపోవడంతో అందుకు అభ్యర్థులను కూడా దించేందుకు సిద్ధంగా ఉందని గెలుపు ఖాయమనే రీతిలో తన పార్టీ శ్రేణులను ఎన్నికలకు సమానత్వం చేస్తూ క్షేత్రస్థాయి క్యాడర్‌లో ఉత్సాహాన్ని ఉరక లెక్కిస్తుంది.

## నిశ్శబ్దం మాటున వ్యూహం ఏమిటో ?

**చందూలాల్ తనయుడి పర్యటన**
**బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూనే**
**వివాహాలు, చావుల కార్యక్రమాలకు హాజరు**
**నియోజకవర్గంలోని కార్యకర్తలతో సంబంధాలు**




**ములుగు, మే 11, ప్రభాతవార్త :**
ఒకప్పుడు ములుగు జిల్లాలో ఓ వెలుగు వెలిగిన మాజీ మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కుమారుడు డా. అజ్మీర ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటూనే ములుగు నియోజకవర్గంలోని ప్రజలతో మాత్రం సన్నిహిత సంబంధాలు కొనసాగిస్తునే ఉన్నారు. గత కొద్ది నెలలుగా ములుగు జిల్లాలోని మంగపేట, ఏటూరునాగారం, గోవిందరావుపేట, వెంకటాపూర్, ములుగు తదితర మండలాల్లో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు, చందూలాల్ అభిమానుల ఇండ్లలో జరిగే వివాహ వేడుకలకు హాజరవుతూ ప్రజలతో సంబంధాలు నెరపుతున్నారు. అలాగే వారి కుటుంబ సభ్యులు మరణిస్తే అంత్యక్రియలకు హాజరుకావడం, పరామర్శలు, సంతాపం వ్యక్తం చేయడం జరుగుతుంది. మంత్రి స్వర్గీయ అజ్మీర చందూలాల్ కు ములుగు ప్రాంతంలో ప్రజల్లో ఎనలేని అభిమానం కలిగిన కార్యకర్తలు ఉన్నారు. ఆయన మంత్రిగా ఉన్నప్పుడు ఆయన అనారోగ్యం దృష్ట్యా పార్టీ కార్యక్రమాల్లో చందూలాల్ తోపాటు ప్రహ్లాద్ కూడా చురుకుగా హాజరయ్యేవారు. ఆయన పార్టీకి చేస్తున్న సేవలను గుర్తించిన బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం ప్రహ్లాద్‌కు ములుగు మార్కెట్ కమిటీ చైర్మన్ పదివి కట్టబెట్టింది. అనంతరం అసెంబ్లీ ఎన్నికలు రావడంతో చందూలాల్ బిఆర్ఎస్ పార్టీ నుండి మరోసారి టికెట్ పొంది బరిలో నిలిచారు. అయితే ములుగు అసెంబ్లీ స్థానం పరిధిలో ఆదివాసీ గిరిజనులు ఎక్కువగా ఉండటం, కాంగ్రేస్ పార్టీ అభ్యర్థి సీతక్కకు ప్రజలు ఓటు వేసి గెలిపించడంతో చందూలాల్ ఓటమి పాలయ్యాడు. అప్పటి నుండి అటూ చందూలాల్, ఇటు ఆయన కుమారుడు ప్రహ్లాద్ పార్టీ కార్యక్రమాల్లో స్తబ్దంగా నిలిచారు.

ఈ నేపథ్యంలో ములుగు ప్రాంతంలో ఒక వెలుగు వెలిగి, నిత్యం ప్రజలతో సంబంధాలు కొనసాగించి, ప్రభుత్వం నుండి నిధులు తీసుకువచ్చి అభివృది చెందిన మంత్రి చందూలాల్ ఓటమితో కుంగిపోయారు. ఎట్టకేలకు అనారోగ్యంతో ఆయన కరోనా కాలంలో మృతి చెందారు. ఇక అప్పటి నుండి డా. ప్రహ్లాద్ ఏ కారణాల చేతనో కాని బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటున్నారు. బిఆర్ఎస్ పార్టీ అధిష్టానం సైతం అతడిని ఎలాంటి పార్టీ కార్యక్రమాలకు ఆహ్వానించపోవడంతో డా. ప్రహ్లాద్ బిఆర్ఎస్ పార్టీకి దూరంగా ఉంటూనే తమ క్యాడర్‌తో సంబంధాలు కొనసాగిస్తున్నారు. ఈ నేపథ్యంలో బిఆర్ఎస్ పార్టీ తనను దూరంగా పెట్టినప్పటికీ ఏనాడు పార్టీని విమర్శించడం కాని, పార్టీని విడిచిపెట్టడం కాని చేయకుండా నియోజకవర్గ ప్రజలతో సంబంధాలు కొనసాగుతుండటం వెనుక ఉన్న వ్యూహం ఏమిటో అనేది ప్రజల్లో చర్చనీయాంశంగా మారింది.

## బిఆర్ఎస్ కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలి

**జూన్ మొదటి వారంలో కేటిఆర్ రాక**
**పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు**
**బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్**




**ములుగు, మే 11, ప్రభాతవార్త :**
బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో ముందుకు పోవాలని బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ అన్నారు. జూన్ మొదటి వారంలో మంత్రి కేటీఆర్ పర్యటన కార్యక్రమం ఉంటుందని, పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఎంతటి వారైనా పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. ఎవరికి వారే ఎమ్మెల్యే అభ్యర్థులం అంటూ కార్యకర్తలను మభ్యపెడితే సహించేది లేదన్నారు. అనంతరం ఇటీవల పందికుంట గ్రామానికి చెందిన సూర సంజీవ రావు ప్రమాదవశాత్తు మరణించగా పార్టీ సభ్యత్వం కలిగి ఉండటంతో కుటుంబ సభ్యులకు పార్టీ ప్రమాద బీమా రూ. 2 లక్షలు చెక్కును పార్టీ నాయకులతో కలిసి అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, రైతు బంధు సమితి జిల్లా అధ్యక్షులు పల్ల బుచ్చయ్య, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు పోరిక విజయ రాం నాయక్, యువజన విభాగం ములుగు నియోజకవర్గ ఇంచార్జీ కోగిల మహేశ్, మండల యువజన విభాగం అధ్యక్షులు బైకాని సాగర్, తాడ్వాయి మండల పార్టీ అధ్యక్షులు దండుగుల మల్లయ్య, సీనియర్ నాయకులు పిన్నిరెడ్డి మధుసూదన్ రెడ్డి, ముడతనపల్లి మోహన్, సానికొమ్ము ఆదిరెడ్డి, బైకానీ ఓదెలు, బల్గూరి నవీన్, గజ్జి నగేష్ మరియు పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**వివాహ వేడుకలకు హాజరైన జడ్పీ చైర్మన్**
ములుగు మండల కేంద్రంలో జరిగిన వెంకటాపూర్ బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు లింగాల రమణారెడ్డి సోదరుడి వివాహానికి ములుగు జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్, జడ్పీ వైస్ చైర్మన్ కుసుమ బడే నాగజ్యోతి, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్ కుమార్, నాయకులు మల్క రమేష్, వేల్పూరి సత్యనారాయణ, కోగిల మహేష్, వేల్పూరి సత్యనారాయణ రావు, విజయ రాం నాయక్, తండ రమేష్, సానికొమ్ము ఆదిరెడ్డి, మాడ్గుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన గెల్లు శ్వేత

**కమలాపూర్ ప్రభాతవార్త మే 11:**
మండల కేంద్రంలోని శంభునిపల్లి గ్రామానికి చెందిన పిడిశెట్టి రమ బాబు కుమార్తె సౌమ్మశ్రీ హరికృష్ణలు, అంబాల గ్రామానికి చెందిన కాల్వ స్వరూప సమ్మయ్య యాదవ్ కుమార్తె మాధవి శివకుమార్‌ల వివాహ వేడుకల్లో రాష్ట్ర టూరిజం డెవలప్‌మెంట్ కార్పోరేషన్ ఛైర్మన్ గెల్లు శ్రీనివాస్ సతీమణి గెల్లు శ్వేత పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పెండ్యాల రవిందర్ రెడ్డి, శంభునిపల్లి గ్రామ ఉపసర్పంచ్ కవిత కుమార్, గ్రామ శాఖ అధ్యక్షలు తంగెల్ల పల్లి తిరుపతి, మాజీ సర్పంచ్‌లు బొల్లం రాజిరెడ్డి, గోపాల్, బిఆర్ఎస్ నాయకులు బుచ్చిరెడ్డి, సత్యారావు, ఆవుల తిరుపతి, క్రాంతి, తూర్పాటి భూపతి రావు, సంతోష్, హరిష్, బోయిని చేరాలు యాదవ్, కిరణ యాదవ్, దూలం రమేశ్, రాజు, ఎల్లస్వామి, ప్రభాకర్, బిఆర్ఎస్ నాయకులు పాక శ్రీనివాస్, పాల్గొన్నారు.



# మండలంలో అభివృద్ధి పనులకు రేగా శంకుస్థాపన





*గుండాల, మే 11 (ప్రభాతవార్త) :* మండలంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, పినపాక శాసనసభ్యులు, ప్రభుత్వ విప్ రేగా కాంతారావు గురువారం విస్తృతంగా పర్యటించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు మండలంలోని శెట్టుపల్లి ప్రాంతానికి బిటిరోడ్డు నిర్మాణం పూర్తి చేసి ఆర్టిసి బస్సును ప్రారంభించారు. స్వయంగా టికెట్ తీసుకొని ఆర్టిసి బస్సులో ప్రయాణంచేసి ఈ ప్రాంత ప్రజల ఎన్నోయేళ్ళ కళను సాకారం చేసారు. ఈ ప్రాంతానికి బస్సు సౌకర్యం రావడంతో ఎంఎల్ఏ రేగా కాంతారావుకు డప్పువాయిద్యాలతో ప్రజలు ఘణస్వాగతం పలికారు. అనంతరం మటన్‌లంక వద్ద వంతెన నిర్మాణానానికి శంకుస్థాపన చేసారు. లింగగూడెం'-చింతలపాడు గ్రామాల మధ్య అలుగువాగైపై వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేసారు. సాయనపల్లి-దామరతోగు రహదారిలో రాళ్ళవాగుపై వంతెన నిర్మాణానికి బ్రిడ్జి నిర్మాణానికై శంకుస్థాపన చేసారు. చిన్న వెంకటాపురం-మల్లెలగుంపు మధ్య కిన్నెరసాని వాగుపై నిర్మించనున్న బ్రిడ్జి నిర్మాణానికై శంకుస్థాపన చేసారు. కొడవటంచ నుండి నడింగూడెంకు వెళ్ళే రహదారి పూర్తి కావడంతో రహదారిని ప్రారంభించారు. మొద్దులగూడెం వద్ద కిన్నెరసాని వాగుపై వంతెన పూర్తి కావడంతో ప్రారంభించారు. అనంతరం రైతువేదికలో ఏర్పాటు చేసిన సభలో కళ్యాణలక్ష్మి, షాదీముబారక్ 81 చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేసారు. అనంతరం ఎంఎల్ఏ రేగా మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేనివిధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. మండలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చి పనులు చేసిన ఘనత బిఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. పెండింగ్లఓ ఉన్న పనులు సత్వరమే పూర్తి చేయాలని సంబంధిత అధికార్లను ఆదేవించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ముక్తి సత్యం, జడ్‌పిటిసి రామక్క, సర్పంచ్ కోరం సీతారాములు, తసీల్దఆర్ నాగదివ్య, ఎంపిడివో సత్యనారాయణ, ఎఈ మోతీలాల్, సిఐ రవీందర్, ఎస్ఐ రాజశేఖర్, భవానీశంకర్, తెల్లం భాస్కర్, మోకాళ్ళ వీరస్వామి, కల్తి లింగయ్య, అజ్జు, యూసఫ్, వట్టం ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# శెట్టిపల్లికి ఆర్టీసీ బస్సు ప్రారంభం

## - బస్సులో వెళ్లిన పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు - హామీ ఇచ్చాను.. అమలు చేశానన్న రేగా

*ఇల్లెందు, (ప్రభాతవార్త) :* మారుమూల ఏజెన్సీ గ్రామమైన గుండాల మండలంలోని శెట్టిపల్లికి గురువారం ఆర్టీసీ బస్సును ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు ప్రారంభించారు. ఇల్లెందు బస్టాండ్ నుంచి బస్సులో టిక్కెట్ తీసుకొని శెట్టిపల్లి గ్రామానికి వెళ్లారు. శెట్టిపల్లి గ్రామానికి కనీస రహదారి సౌకర్యం లేక పోవడం, గుట్టల మీద నుంచి ఆ గ్రామానికి వెళ్లానని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ నెరవేర్చేందుకు ఆర్టీసీ బస్సును శెట్టిపల్లికి బస్సును ప్రారంభించినట్లు రేగా వెల్లడించారు. కొత్తగూడెం, మణుగూరు డిపోలకు చెందిన రెండు బస్సులలో ఇల్లెందు



మీదుగా బస్సులోనే ప్రయాణించి వెళ్లారు. తన ప్రయాణంలో ఆర్టీసీ సేవలను కూడా పరిశీలన చేస్తున్నానని, ప్రయాణీకులు గ్రామాల ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. మారుమూల ప్రాంతాలకు ఆర్టీసీ సేవలను



విస్తృత పరుస్తున్నట్లు ఆయన వెల్లడించారు. ఆయన వెంట జిల్లా గ్రంథాలయ సంస్థ ఛైర్మన్ దిండిగాల రాజేందర్, ఇల్లెందు మున్సిపల్ వైస్ ఛైర్మన్ సయ్యద్ జానీపాషా తదితరులు వెళ్లారు.

## విగ్రహాల ప్రతిష్ట వేడుకలో పాల్గొన్న నాయకులు



*కామేపల్లి, మే 11 (ప్రభాతవార్త) :* కామేపల్లి మండలం బాసితేనగర్ గ్రామంలో నూతనంగా నిర్మించిన శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఇల్లందు మాజీ ఎమ్మెల్యే,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిషత్ ఛైర్మన్ కోరం కనకయ్య,డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్‌లు పాల్గొని గురువారం ప్రత్యేక పూజలు నిర్వహించారు.గ్రామంలో ప్రతిష్టించిన గ్రామ దేవతలు ముత్యాలమ్మ , బోడ్రాయిలను దర్శించుకుని ముత్యాలమ్మ ఆలయం వద్ద గ్రిల్స్ ఏర్పాటు గురించి జడ్పీ ఛైర్మన్‌తో గ్రామ పెద్దలు ప్రస్తావించగా గ్రామస్తులకు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ బాలు నాయక్, ఎంపీపీ బానోత్ సునీతరాందాస్, మాజీ సర్పంచ్ అరెరవి, నాయకులు ఫతేమహ్మద్, భద్రు, రాంమూర్తి, నాగేశ్వరరావు, ఉపేందర్, వెంకన్న, సైదులు, కర్నాటి వెంకటేశ్వర్లు, కోరం సురేందర్, చందర్‌సింగ్, రాథోడ్, బోడా మంగీలాల్ నాయక్, భూక్యా సర్దార్, రావూరి సతీష్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన దివ్యాంగులు మీ సేవలో స్లాట్ బుక్ చేసుకోవాలి

*కామేపల్లి, మే 11 (ప్రభాతవార్త):* కామేపల్లి,సింగరేణి,ముదిగొండ మండలాలలోని అర్హులైన దివ్యాంగులు మీ సేవలో శుక్రవారం స్లాట్ బుక్ చేసుకోవాలని ఏపిఎం కట్టా సురేందర్‌బాబు గురువారం కోరారు.అర్హులైన దివ్యాంగులు ఆధార్‌కార్డు, ఫోటో తీసుకొని మీ సేవకు వెళ్ళి స్లాట్ బుక్ చేసుకోవాలని అన్నారు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.ఈ నెల 16వ తేదీన ఖమ్మం ప్రభుత్వ జిల్లా హాస్పిటల్‌లో జరిగే సదరం క్యాంపుకు మీ సేవ స్లిప్, ఆధార్ జిరాక్స్, ఫోటో,వైద్య పరీక్షల కాపీలతో హాజరుకావాలని అన్నారు.ఈ విషయమై ఎంపిడివో,ఎంసి సిబ్బంది ద్వారా దివ్యాంగులకు గ్రామ స్థాయిలో సమాచారం ఇవ్వడం కూడా జరిగిందన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, మే 11 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం పండితాపురం గ్రామానికి చెందిన చల్లా రమేష్, లక్ష్మీల కుమారుడు ప్రవీణ్, సునీతల వివాహ కార్యక్రమంలో డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో



వారితో పాటు షేక్ ఫతేమహ్మద్, చల్లా నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.





## లైంగిక వేధింపులు సిగ్గు చేటు

### బ్రిజ్ భూషణ్‌ను అరెస్ట్ చేయాలని డిమాండ్



*ఇల్లెందు, (ప్రభాతవార్త) :* సీపీఐ అనుబంధ ఎన్ఎఫ్ఐడబ్ల్యూ ఇల్లెందు పట్టణ సమితి ఆధ్వర్యంలో మహిళా మల్లయోధులకు మద్దతుగా పట్టణ కేంద్రంలో గురువారం సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు కమటం చంద్ర, జిల్లా సమితి సభ్యురాలు కనకతార, సీపీఐ పట్టణ కార్యదర్శి బంధం నాగయ్యలు మాట్లాడుతూ ఒలంపిక్స్, కామన్వెల్త్ గేమ్స్ పతకాలేఏ ఆధిం,ఇ భానతదూశ కీర్తి పతకాన్ని ప్రపంచం వ్యాప్తంగా చాటిన మహిళా మల్లయోధులపై బీజేపీ ఎంపీ బ్రిజ్ భూషన్ శరణ్‌సింగ్ లైంగిక వేధింపులకు పాల్పడటం అవమానకరమని విమర్శించారు. బ్రిజ్‌భూషన్ వంటి నిందితులను కాపాడుతూ న్యాయం కోసం పోరాడుతున్న మహిళా క్రీడాకారులను అవమానపరుస్తూ బీజేపీ దేశం పరువు తీస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి ఉడత ఐలయ్య, చెరుకు సారయ్య, మౌలానా, సుధీర్, శ్రీలక్ష్మి, చంద్రకళ, కనకతార, ఎర్రమ్మ, జమున, ఎల్లమ్మ, శేషమ్మ తదితరులు పాల్గొన్నారు.

## వెంకటమ్మ సంతాప సభ ఏర్పాటు



*ఇల్లెందు అర్బన్, (ప్రభాతవార్త) :* ప్రజల బాధలే తన బాధలుగా జీవించిన నాయకురాలు దండు వెంకటమ్మ అని పీవోడబ్ల్యూ రాష్ట్ర నాయకురాలు బయ్య శారద అన్నారు. ప్రగతిశీల మహిళా సంఘం ఆధ్వర్యంలో దండు వెంకటమ్మ సంతాపసభను ఇల్లెందులోని స్టేషన్ బస్తీలో నిర్వహించారు. ఈ సంతాప సభకు పట్టణ నాయకురాలు కొండపల్లి తులసి అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో నాయకులు బయ్య వరప్రసాద్, కొండపల్లి శ్రీనివాస్, కూరపాటి పద్మ, భారతి, కమల పాల్గొన్నారు.

## చల్లా రంగయ్యను పరామర్శించిన మల్లిబాబు యాదవ్

*కామేపల్లి, మే 11 (ప్రభాతవార్త):* కామేపల్లి మండలం బండిపాడు గ్రామానికి చెందిన చల్లా రంగయ్య సతీమణి చల్లా తిరుపతమ్మ మృతి చెందడంతో వారి కుటుంబాన్ని డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ గురువారం



పరామర్శించారు.ఆమె మృతి పట్ల తీవ్ర సంతాపంను కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు.తిరుపతమ్మ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు షేక్ ఫతే మహ్మద్,చల్లా వీరన్న, కోటేశ్వరరావు, తురక నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# గిరకతాటిచెట్టు ఎక్కి కల్లుతీసిన మంత్రి ఎర్రబెల్లి

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

పాలకుర్తి మండలం మల్లంపల్లి గ్రామంలో గత మూడుసంవత్సరాల క్రితం తాను పంపిణీచేసిన గిరకతాడుకి కల్లు పారుతుండడంతో గమనించిన రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గురువారం గిరక తాటిచెట్టు ఎక్కి కల్లుతీసి ఆ కల్లును తాగారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్లుగీత కార్మికులను ప్రోత్సహిస్తూ అన్నిరకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు. గీత కార్మికులు ఉపాధికోసం గిరకతాటి చెట్లను పంపిణీ చేయడంతో ఇప్పుడు గిరకతాడిచెట్టు ద్వారా వచ్చే కళ్లుతో వారు ఉపాధి పొందడం ఆనందంగా ఉందన్నారు. హైదరాబాద్‌లో ప్రారంభించిన నీరాకేఫ్ మంచి స్పందన వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు ఉన్నారు.






# పట్టణ సమస్యలపై గలమెత్తుతున్న రాణా

నర్సంపేట, మే 11, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ నియోజకవర్గ నాయకులు గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి పట్టణంలో ఉన్న సమస్యలను తెలుసుకొని వాటి పరిష్కారం కోసం ప్రభుత్వాన్ని నిలదీసే కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. గత వారం రోజుల నుండి పట్టణంలోని పలు వార్డులలో తిరుగుతున్న రాణాకు ప్రజలు అనేక సమస్యలను వెల్లగక్కుతున్నారు. ఇప్పటి వరకు ఐదు వార్డులలో పర్యటన చేపట్టిన రాణా ప్రతి వార్డులో మంచినీటి సమస్య, డ్రైనేజి సమస్య, వీది దీపాల సమస్యతో పాటు ప్రభుత్వం ప్రకటించిన డబుల్‌బెడ్‌రూమ్ ఇల్లు, పెన్షన్‌ల విషయమై ప్రజల నుంచి వినతులు వస్తున్నాయని తెలిపారు. ముఖ్యంగా డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్థంగా ఉండటంతో లెనిన్‌నగర్, కాళోజినగర్ ఏరియాలలో చిన్న చిన్న నీటి గుంటలలో నీరు నిల్వడంతో విపరీతమైన దోమలు, పందులు సంచరించడం వల్ల ప్రజలు తీవ్ర అనారోగ్యానికి గురవుతున్నారన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి అభివృద్దే ద్యేయంగా పనిచేస్తున్నానంటున్న పెద్ది సుదర్శన్‌రెడ్డి వార్డులు తిరిగితే అసలు సమస్యలు బయటపడుతాయని, పట్టణాన్ని స్మార్ట్ సిటి అందమైన పట్టణంగా సుందరీకరణ చేస్తానని గతంలో విడుదల చేసిన బ్రోచర్ ప్రకారం పనుల్లో ఏ ఒక్క పని పూర్తి కాలేదన్నారు. పట్టణ సమస్యలపై తాను ప్రజల నుండి వివరాలు సేకరిస్తుంటే ఎమ్మెల్యే మాత్రం రాజకీయ కక్షతో కొంత మంది స్థాయి లేని వాళ్ల అభివృద్ధిని చూసి ఓర్వలేక విమర్శలు చేస్తున్నారని పత్రికా ముఖంగా విమర్శించడం సరికాదన్నారు. 2018లో రాజకీయ రంగ ప్రవేశం చేసిన నేను బిఆర్ఎస్ పార్టీలో చేరిన తాను ఎవరి ప్రయోజనం కోసం పనిచేసానో వారికి తెలుసన్నారు. నియోజకవర్గంలో యువకుల సంక్షేమమే ద్యేయంగా పలు కార్యక్రమాలు చేపట్టానని ఏ గ్రామంలో ఏ నిరుపేదకు ఆపతి వచ్చిన తాను పార్టీలకు అతీతంగా ముందుండి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు. పార్టీలతో సంబంధం లేకుండా ప్రజా సమస్యలే ద్యేయంగా ముందుకు పోతున్నానని గిట్టని అధికార పార్టీ నాయకులు నాపై లేని పోని ఆరోపణలు చేయడం సరికాదన్నారు. అధికార పార్టీ నాయకులకు దమ్ముంటే ఆయా వార్డులలో తిరిగితే సమస్యలు తెలుస్తాయన్నారు. కొన్ని వార్డుల్లో పర్యటిస్తున్న సమయంలో కొంత మంది మహిళలకు కౌన్సిలర్లు సిలెండర్లు, పెన్షన్లు ఇస్తామంటూ ఆరోపణలు వచ్చాయని తాను వెల్లడిస్తే పనిగట్టుకొని వ్యతిరేకంగా చెప్పించడం వారి అవినీతి కోసం ప్రయత్నిస్తున్నారన్నారు. ఇంతకాలం



నియోజకవర్గంలోని గ్రామాలు గ్రామాభివృద్ధి సంక్షేమం కోసం పనిచేశానని కొన్ని రోజుల పాటు 24 వార్డులు తిరిగి సమస్యలు వెలికి తీస్తానన్నారు. ప్రస్తుతం బిజెపి పార్టీలో ఉన్న నేను పార్టీ ఎదుగుదలకు పనిచేస్తూనే నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యలపై స్పందిస్తానని తెలిపారు. ఎవరు ఎన్ని విమర్శలు చేసినా తాను ప్రజల మధ్యలో ఉంటూ ప్రజల నాయకుడిగా పేరు తెచ్చుకుంటానని ఇందుకోసం తాను చేస్తున్న కార్యక్రమాలకు యువతులు మహిళలు, ఇతర ప్రజల నుండి మంచి స్పందన వస్తుందన్నారు. తన ఎదుగుదలను ఓర్వలేని అధికార పార్టీ నాయకులు అనవసరమైన ఆరోపణలు చేయడం మానుకొని అభివృద్ధి కోసం పాటుపడాలని కోరారు.

# తల్లి జ్ఞాపకార్ధం మొక్కల పంపిణీ



అన్నపురెడ్డిపల్లి, మే 11, ప్రభాతవార్త

మరణానంతరం కూడా వారి జ్ఞాపకాలు గుర్తుండేందుకు దశదిన కర్మరోజు మరణించిన వారిపేరును ముద్రించి ఏదో ఒక వస్తువు ఇవ్వటం హిందూ సాంప్రదాయంలో తర తరాలుగా వస్తుంది. అదేకోవలో తన తల్లి మరణానికి గుర్తుగా పూలమొక్కలను పంపిణీ చేశాడు ఒక వ్యక్తి. మండల పరిధిలోని రాజాపురం గ్రామంలో ఇటీవల గుండెపోటుతో అకస్మాత్తుగా మృతిచెందిన పుచ్చకాయల సత్యావతి (55)జ్ఞాపకార్ధం తన కుమారుడు వెంకటేశ్వరరెడ్డి గురువారం జరిగిన దశదినకర్మ లో కడియం నుండి తెప్పించిన 1000 పూల మొక్కలను గ్రామస్తులకు, బంధువులకు పంపిణీ చేశాడు. దీంతో గ్రామస్తులు, బంధువులుహర్షం వ్యక్తం చేశారు.

# డీఎస్పీకి ఆంత్రిక్ సురక్ష సేవా పథకం

## హోం మంత్రి చేతుల మీదుగా అందజేత

## అభినందించిన ములుగు ఎస్పీ, ఓఎస్‌డి




ములుగు, మే 11, ప్రభాతవార్త :

ములుగు డీఎస్పీ రవీందర్ తో పాటు వెంకటాపురం సిఐ శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్ లకు ఆంత్రిక్ సురక్ష సేవా పథకం వరించింది. ఈ మేరకు హైదరాబాద్‌లో హోం మ ంత్రి మహమూద్ అలీ చేతుల మీదుగా అవార్డు అందుకున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన ఈ పథకం మావోయిస్టు ప్రభాల్యం ఉన్న ప్రాంతాల్లో సమర్ధవంతంగా పనిచేసిన పోలీసు ఆఫీసర్లకు ప్రతి రెండేళ్లకు ఒకసారి అందజేశారు. 2019 సంవత్సరానికి గాను ములుగు డీఎస్పీ ఎన్. రవీందర్, సిఐ వెంకటాపురం శివ ప్రసాద్, సిసిఎస్ సిఐ రవీందర్‌లను ఈ అవార్డుకు ఎంపిక చేసి అందజేశారు. అవార్డు అందుకున్న డీఎసీ ్పని, సిఐలను ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ఓఎస్‌డి అశోక్ కుమార్‌లు అభినందించారు.

# ఎంసీహెచ్ ఆస్పత్రిని ఆకస్మిక తనిఖీచేసిన కలెక్టర్

జనగామ రూరల్, మే11 ప్రభాతవార్త :

జనగామ జిల్లాకేంద్రంలోని చంపక్‌హిల్స్‌లోగల ఎంసీహెచ్ ఆస్పత్రిని గురువారం జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో నార్మల్ డెలివరీలను ప్రోత్సహించాలని, ఆస్పత్రికి వచ్చిన ప్రతీ గర్భిణీ స్త్రీలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు తీసుకోవాలని, ఓపీ రిజిస్ట్రేషన్ అయిన తరువాత కౌన్సిలింగ్ నిర్వహించి పరీక్షలు ఆస్పత్రిలోనే జరగాలని, స్కానింగ్‌లు కూడా ఆస్పత్రిలోనే జరగాలన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగా వచ్చినటువంటి డీఎంహెచ్‌వో డాక్టర్ ప్రశాంత్, డాక్టర్ సుగుణాకర్‌రాజు, ప్రోగ్రాం ఆఫీసర్ ఎంసీహెచ్ డా. రవీందర్, ఎంసీహెచ్ డాక్టర్లు, గైనకాలజిస్టులు పాల్గొన్నారు. అనంతరం నిర్మాణంలో ఉన్న మెడికల్ కాలేజీని పనితీరును ఇంజనీర్లతో కలిసి సమీక్షించారు.





# రైతుల లబ్ధికోసం దాన్యం కొనుగోలు కేంద్రాలు

## ప్రభుత్వం రైతుల కోసమే సౌకర్యం

## దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు ..

## బీరెల్లిలో ప్రభుత్వం కొనుగోలు కేంద్రం

తాడ్వాయి, ప్రభాతవార్త :

రైతుల సౌకర్యం కోసం ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తుందని బీరెల్లి సర్పంచ్ జాగ చంద్రం అన్నారు. మండలంలోని బీరెల్లి గ్రామంలో సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. నిర్వహకులు దాయ వెంకన్న కొనుగోలు కేంద్రాన్ని నిర్వహిస్తూ చుట్టుపక్కల గ్రామాల రైతులకు లబ్ధిపొందే విదంగా కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారని తెలిపారు. బీరెల్లి పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఈ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించాలని కోరారు. రైతులకు అనుగుణంగా ఈ కేంద్రం అందుబాటులో ఉంటుందన్నారు. రైతులకు నాణ్యమైన ధాన్యాన్ని మద్దతు ధరకు కొనుగోలు చేస్తుందన్నారు. ప్రభుత్వ కేంద్రంలోనే ధాన్యాన్ని విక్రయించినట్లు అయితే అన్ని విధాలుగా సౌకర్యంగా ఉంటుందన్నారు. సహకార సంఘం డైరెక్టర్‌లు ఈ సంఘం ద్వారా రైతులకు



సహాయ సహకారాలు అందిస్తారన్నారు. ఖరీఫ్ సీజన్ కాకుండా రబీ సీజన్‌లో కూడా రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రంలో విక్రయించినట్లు అయితే లాభసాటిగా ఉంటుందన్నారు. ఏ విషయమైన సమస్యలు ఉన్నట్లు అయితే ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహకులను సంప్రదించి వారి సమస్యలను పరిష్కరించుకోవాలని అన్నారు. వర్షాకాలంలో కాకుండా రబీ సీజన్‌లో కూడా కొనుగోలు కేంద్రం ఎంతో లబ్ధి చేస్తుందన్నారు. బీరెల్లి కేంద్రం ద్వారా చుట్టుపక్కల గ్రామాలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో బెజ్జూరి శ్రీనివాస్, వంగరి అనసూర్య, సదానందం, మెంటని శ్రీనివాస్, వార్డుమెంబర్‌లు, గాదె శివ, వంగరి పుల్లయ్య, వంగరి సురేష్, గడిదాసు సత్యం, నూశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.

## సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కెసిఆర్



వైరా, మే11,ప్రభాతవార్త:
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని వైరా ఎమ్మెల్యే లావుడ్యా రాములునాయక్ అన్నారు. వైరా మున్సిపాలిటీ పరిధిలోని పల్లిపాడు గ్రామంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాములునాయక్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ గ్రామీణ ప్రాంత ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్నారని, గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సమస్యలను దృష్టిలో పెట్టుకొని ముఖ్యమంత్రి కెసిఆర్ కంటి వెలుగు ఆరోగ్య మహిళ కార్యక్రమాలు చేపట్టి మెరుగైన వైద్యాన్ని అందిస్తుందని అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని, అవి దేశంలోని ఆదర్శంగా నిలిచాయని అన్నారు. ప్రభుత్వాన్ని సంక్షేమ పథకాలు ప్రతిఒక్కరికి అందేవిధంగా కృషి చేయాలని కోరారు. దృష్టిలోపం కలిగిన ప్రతిఒక్కరికి కళ్ళజోళ్ళు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, మున్సిపాల్ వైస్ చైర్మన్ సీతారాములు, కౌన్సిలర్లు చల్లగుండ్ల నాగేశ్వరరావు, వేణు, నాగేశ్వరరావు, మండల అధికారులు మున్సిపాల్ కమీషనర్ వెంకటేశ్వర్లు, వైద్య ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అంగన్‌వాడీ కేంద్రాల్లో వస్తువులను పంచిన సన్‌రైజ్ సంస్థ



వైరా, మే11,ప్రభాతవార్త:
గురువారం చెన్నైలో పుట్టినరోజు జరుపుకుంటున్న ఏనుగు కిషోర్‌బాబు తన పుట్టినరోజు సందర్భంగా సన్‌రైజ్ అభ్యుదయ సేవా సమితి వైరా వారి ద్వారా వైరా మండలం పాలడుగు గ్రామంలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలు కూర్చోడానికి బేబిచైర్స్, ఉపాధ్యాయులకు కుర్చీలు, వాటర్ క్యాన్‌లను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా సంస్థ అధ్యక్షులు మాలతిదాస్ మాట్లాడుతూ మా సంస్థ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో వస్తువులు అందజేయడం ఆ పిల్లల్లో ఉత్సాహాన్ని నింపడం చాలా ఆనందంగా ఉందని చెప్పారు. తమ సంస్థ ద్వారా అంగన్‌వాడీ కేంద్రాల్లో, పాఠశాలల్లో విద్యార్థులకు అవసరమైన మెటీరియల్ అందిస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందనానరు. ఈ కార్యక్రమంలో సంస్థ ప్రతినిధులు షేక్ మహబూబ్‌సుభాని, బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు ఏనుగు సుమన్‌బాబు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయా, విద్యార్థులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆయిల్‌ఫాం సాగుతోనే రైతుల ఆర్థికాభివృద్ధి

మోత్కూరు ప్రభాతవార్త:
పనకబండ గ్రామంలో రైతు ఓర్సు నర్సింహ వ్యవసాయ క్షేత్రంలో 15 ఎకరాల్లో ఆయిల్ పామ్ మొక్కలు నాటి వేయటానికి గురువారం రాష్ట్ర ఆయిల్ ఫెడ్ చైర్మన్, బిఆర్ఎస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి క్షేత్ర సందర్శన చేశారు. ఈ సందర్భంగ ఆయన మాట్లాడుతూ.. ఆయిల్ ఫామ్ సాగుతోనే రైతుల ఆర్థిక అభివృద్ధి సాధ్యం కాబటి జిల్లాలోని రైతులు ఆయిల్ సాగువైపు రావాలన్నారు. వచ్చే నెల జూన్ నుండి ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవడానికి అనువైన సమయం కాబట్టి రైతులు డ్రిప్ సర్వేలు చేయించుకోవాలన్నారు. ఆయిల్ పామ్ మొక్కలను నాటుకున్న తరువాత అంతర్ పంటలు పత్తి, కంది ఇతర మెట్ట పంటలు పండించుకునే అవకాశం ఉంటుంది.

## వైభవంగా మదన్‌లాల్ కుమారుడి వివాహ వేడుక



వైరా, మే11,ప్రభాతవార్త:
మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్, మంజుల దంపతుల ఏకైక కుమారుడు మృగేంద్రలాల్(ఐఏఎస్), శ్వేతాసుమన్(ఐఏఎస్)తో ఇండోఖతర్ కొణిజర్ల వద్ద స్వస్తిశ్రీ చాంద్రమానేన శ్రీశోభృత నామ సంవత్సరం వైశాఖ మాస బహుళ షష్టి గురువారం ఉదయం 9.30 గంటలకు ఉత్తరాషాడ నక్షత్ర యుక్త మిధున లగ్న పుష్యరాంశమున



వివాహం అంగరంగ వైభవంగా కన్నుల పండుగగా జరిగింది. ఇండోఖతర్‌లో జరిగిన వివాహ వేడుకల్లో నూతన దంపతులను రాజకీయ ప్రముఖులు, బంధుమిత్రులు, స్నేహితులు, శ్రేయోభభిలాషులు నూతన దంపతులను ఆశీర్వదించారు. ఆశీర్వదించిన వారిలో రాష్ట్ర రవాణా శాఖామంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, రాష్ట్ర శిశు సంక్షేమ శాఖమంత్రి సత్యవతి రాథోడ్, పార్లమెంటు సభ్యులు నామా నాగేశ్వరరావు, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమలర్‌రాజు, జిల్లా కలెక్టర్ గౌతమీనన్, సిపి విష్ణువారియర్, పలు



రాష్ట్రాలకు చెందిన ఐఏఎస్, ఐపిఎస్‌లు, కొత్తగూడెం జెడ్పీటిసి కోరం కనకయ్య, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య, పొదేం వీరయ్య, బానోతు హరిప్రియ, మాజీ మంత్రివర్యులు తుమ్మల



నాగేశ్వరరావు, డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ పార్లమెంటు సభ్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, బానోతు విజయబాయ్, చింతనిప్పు సుధాకర్, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఖమ్మం మేయర్ నీరజ, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, మాజీ శాసనసభ్యులు గుమ్మడి నరసయ్య, జావేద్, పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.




## నేడు మండలంలో పొంగులేటి పర్యటన

కారేపల్లి, ప్రభాతవార్త, మే 11



సింగరేణి మండలంలో మాదారం, బాగ్యనగర్ తండా గ్రామాలలో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శుక్రవారం పర్యటించనునా న్నరు మాదారం సర్పంచ్ అజ్మీర నరేష్‌నాయక్ సోదరుడు వివాహ రిసెప్షన్‌కు హాజరు కావడంతోపాటు నూతన వధూవరులను ఆశీర్వదించనున్నారు. అదేవిదంగా బాగ్యనగర్ తండా ఎంపిటిసి ఈశ్వరీ నందరాజ్ కుమారుడి వివాహ వేడుకలకు హాజరుకానున్నట్లు పొంగులేటి వర్గీయులు తెలిపారు. మధా ్యహ్నం సమయంలో మాదారం, బాగ్యనగర్ తండా గ్రామాలలో పర్యటిస్తారని మాదారం సర్పంచ్ నరేష్‌నాయక్ తెలిపారు.

## వివాహ వేడుకకు హాజరైన వీరునాయక్



కారేపల్లి, ప్రభాతవార్త, మే 11
వైరా మాజీ శాసనసభ్యులు బానోతు మదన్‌లాల్ కుమారుడు మృగేందర్‌లాల్ శ్వేతసుమన్‌ల వివాహ వేడుక గురువారం ఖమ్మం సమీపంలో జరగగా టిఎస్ టిటిఎఫ్ రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ అజ్మీర వీరూనాయక్‌తోపాటు పలువురు హాజరై వదూవరులను ఆశీర్వదించారు ఈ కార్య క్రమంలో ఖమ్మం జిల్లా అధ్యక్షులు భూక్యా మంగ్యానాయక్, రాష్ట్ర కోశాధికారి బానోతు శ్యాంలాల్, నరేష్,సుబ్బారావు, రాంబాబు, కిషన్ తదితరులు పాల్గొన్నారు

## రైతులకు మేలుచేస్తున్న రైతుబంధు పథకం

కారేపల్లి, ప్రభాతవార్త, మే 11



మండలంలోని వందలాది మంది రైతులకు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తున్న రైతుబంధు పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని మండల రైతుబందు కన్వీనర్ ఈసాల నాగేశ్వరరావు అన్నారు గురువారం కారేపల్లిలో ఆయన మాట్లాడు తూ రైతుబంధు పథకం కింద రెండు విడుతల్లో ఎకరానికి పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందజేయడంతో రైతుల పెట్టుబడులకు ఇబ్బంది లేకుండా ఉందన్నారు. రైతులు వ్యవసాయ పెట్టుబడుల కోసం బ్యాంకుల చుటూ ్ట, వడ్డీ వ్యాపారుల చుట్టూ తిరిగేవారని నేడు ముఖ్యమంత్రి కెసిఆర్ అందజేస్తున్న పెట్టుబడి సాయంతో వ్యవసాయ సాగుకు కొంత ఉపయోగపడుతుందన్నారు గతంలో పంటలు సాగుచేసేందుకు రైతులు ఎరువుల మందు దుకాణాలలో అప్పులు తీసుకవచ్చి సాగుచేసిన పైకం వారికే ఇచ్చేవారని నేడు వ్యవసాయ సాగుకు అనుకూలంగా రైతుల ఖాతాల్లో పైకం రావడంతో విత్తనాలు, ఎరువులు,కొనుగోలు చేసేందుకు ఉపయోగపడుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పెట్టుబడి సాయంగా తెలంగాణ రైతులకు రూ. 65వేల కోట్ల ఆర్థిక సాయం అందజేయడంతో 65లక్షల మంది రైతులకు ఉపయోగపడిందన్నారు.

## ముస్తాబు వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణంలో డాక్టర్ సోమలింగారెడ్డి హాస్పటల్ రోడ్డులో గల గంగుల మురళి, మంగతాయారు దంపతుల తనయుడు చి॥ సాయికృష్ణ–చి॥ల॥సౌ॥ మమత వివాహ సందర్భంగా గురువారం జరిగిన వరుని ముస్తాబు వేడుకలో ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని నూతన వరుడిని ఆశీర్వదించి, వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి ప్రతినిధులు డాక్టర్ లక్కినేని రఘు, పసుమర్తి చందర్‌రావు, పెనుబల్లి జట్పిటిసి చెక్కిలాల మోహన్‌రావు, పెనుబల్లి బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు కనగాల వెంకట్రావు, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు పెడకంటి రామకృష్ణ, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కమ్లి, మండల సెక్రటరి కొరకొప్పు ప్రసాద్, నాయకులు రాచమళ్ళ నాగేశ్వరరావు, కాటేపల్లి రజనీకాంత్, ఇసాక్, వార్డు సభ్యులు ఎనుముల రాధమ్మ, చారుగుండ్ల సందీప్, గుమ్మా నాగేశ్వరరావు, గంగుల గోపి, గంగుల నారాయణరావు, ఎనుముల శివ తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ ఎంప్లాయ్ అవార్డు అందుకున్న అనిల్‌కుమార్

*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*



నేషనల్ ఎయిడ్స్ కంట్రోల్ సహకారంతో తెలంగాణ స్టేట్ ఎయిడ్స్ కంట్రోల్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న చైల్డ్ ఫండ్ ఇండియా లింక్ వర్కర్ స్కీం 2022-2023 వార్షిక సంవత్సర బెస్ట్ ఎంప్లాయ్ అవార్డును ప్రకటించింది. ఈ సందర్భంగా కల్లూరు క్లస్టర్ లింక్ వర్కర్‌గా పనిచేస్తున్న లింక్ వర్కర్ అనిల్‌కుమార్‌కు బెస్ట్ ఎంప్లాయ్ అవార్డుతో పాటు రివార్డుని డిఆర్‌పి శివయ్య చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా శివయ్య మాట్లాడుతూ వార్షిక సంవత్సరంలో కనబరిచినటువంటి ఉత్తమ ప్రతిభకు గాను జిల్లా స్థాయిలో బెస్ట్ ఎంప్లాయ్‌ని ఎంపిక చేయడం జరిగిందని, లింక్ వర్కర్ అనిల్‌కుమార్ మండల పరిధిలోని మీటింగ్స్ విషయాల్లో, టెస్టింగ్స్ విషయాల్లో అదే విధంగా అవగాహన కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని తన ప్రతిభను కనబరిచాడని, మండల స్థాయిలో హెచ్ఐవి నిర్మూలనకు ఎంతగానో కృషిచేస్తున్నారని పేర్కొన్నారు. కల్లూరు పిహెచ్‌సి డాక్టర్ నవ్యకాంత్, వైద్య సిబ్బంది అవార్డునందుకోవడంపై అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్‌డి రామకృష్ణారెడ్డి, సూపర్‌వైజర్ డి. నిరోషా, మధుబాబు, ఉమ్మడి ఖమ్మం జిల్లా లింక్ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## సాయి రూపను సన్మానించిన ఎమ్మెల్యే సండ్ర



*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*

కల్లూరు లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో పది పరీక్షా ఫలితాల్లో పదికి పది జిపిఏ సాధించిన కె. సాయిరూపను గురువారం స్కూల్ యాజమాన్యం లిటిల్ ఫ్లవర్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శాలువాతో సన్మానించి, బోకేలతో శుభాకాంక్షలు తెలిపారు. రానున్న కాలంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నట్లు తెలిపారు. కె. సాయిరూప తల్లిదండ్రులకు స్కూల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఆర్‌సిఎం చర్చి ఫాథర్ విన్సెంట్ జన్మదిన వేడుకలో పాల్గొని కేక్ కట్ చేయించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ఉపాధ్యాయులు, కల్లూరు మండల బీఆర్ఎస్ నాయకులు, యూత్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూఢిల్లీలో జరిగే ఎగ్జిబిషన్‌కు తల్లాడ బాలభారతి విద్యార్థికి అవకాశం

*తల్లాడ, మే 11, ప్రభాతవార్త*



నేషనల్ టెక్నాలజీ డే సందర్భంగా న్యూఢిల్లీలోని ప్రగతిభవన్‌లో ఈ నెల 11 నుండి 14వ తేదీ వరకు సైన్స్ అండ్ టెక్నాలజి వారు నిర్వహించే ఎగ్జిబిషన్‌లో తల్లాడకు చెందిన బాలభారతి విద్యాలయం విద్యార్థి తాళ్ళూరి ఉదయ్‌కిరణ్‌కు అవకాశం దక్కింది. ప్రధానమంత్రి నరేంద్రమోడి, సైన్స్ అండ్ టెక్నాలజి మంత్రి, రక్షణశాఖ మంత్రి పాల్గొనే ఈ ఎగ్జిబిషన్‌కు తల్లాడ విద్యార్థి తాళ్ళూరి ఉదయ్ కిరణ్‌కు అవకాశం దక్కటం పట్ల ఎంఈఓ ఎన్.దామోదర ప్రసాద్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్, ప్రిన్సిపాల్ తాళ్ళూరి రామారావు తదితరులు అభినందించారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎంపి పొంగులేటి



*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*

మండల పరిధిలోని కల్లూరు, పుల్లయ్య బంజర, చిన్న కోరుకొండి తదితర గ్రామాల్లో గురువారం జరిగిన పలు వివాహ వేడుకల్లో ఖమ్మం మాజీ ఎంపి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి, శుభాకాంక్షలు అందజేశారు. పుల్లయ్య బంజర్‌లో జరిగిన వివాహ వేడుకల్లో నూతన వధూవరులు మంకిని సైదులు–భువనేశ్వరి, గాదె శ్రీనివాసరావు–వెంకట రమణ వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. అలాగే పట్టు వస్త్రాలు బహుకరించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి మాజీ చైర్మన్ మువ్వా విజయబాబు, నాయకులు కిష్టంశెట్టి ఏడుకొండలు, యాసా వెంకటేశ్వరరావు, నోటి కృష్ణారెడ్డి, వేమిశెట్టి ఏడుకొండలు, బుర్రి వీరయ్య, మాడిశెట్టి శ్రీనివాసరావు, బోబోలు కృష్ణయ్య, రమేష్, రంగు లక్ష్మణరావు, అబ్బూరి శ్రీధర్‌రావు, పెద్దబోయిన వెంకటేశ్వరరావు, కిష్టంశెట్టి నరసింహారావు, ఏనుగు సత్యంబాబు, మాజీ ఎంపిటిసి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మట్టా దంపతులు



*కల్లూరు, మే 11, ప్రభాతవార్త*

కల్లూరు పట్టణ పరిధిలోని పుల్లయ్య బంజర్ రోడ్డులో గురువారం జరిగిన జోనెబోయిన నాగేశ్వరరావు–అంజలి దంపతుల కుమారుడి వివాహ వేడుకలో జిల్లా నాయకులు డాక్టర్ మట్టా దయానంద్, రాగమయి దంపతులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.

## 16,17 తేదీలలో మండల స్థాయి సీఎం కప్ 2023

*ఆత్మకూరు(ఎం) ప్రభాతవార్త:*

సీఎం కప్ 2023 సంవత్సరానికి సంబంధించి మండల స్థాయిలో ఈనెల 16 నుండి 17 వరకు క్రీడలు మండల పరిధిలోని 15 నుండి 36 సంవత్సరముల వయసు కలిగిన యువతీ, యువకులకు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల ఆత్మకూరు నందు నిర్వహించబడునని ఆత్మకూరు(ఎం) ఎంపీడీఓ తెలిపారు. గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఏర్పాట్లపై సమావేశం ఏర్పాటు నిర్వహించారు.




## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎమ్మెల్యే సండ్ర



*సత్తుపల్లి,మే 11,ప్రభాతవార్త:*

సత్తుపల్లి పట్టణం, జూపల్లి కంటి ఆస్పత్రి రోడ్డుకు చెందిన మరవత్ మధు, సీత దంపతుల కుమార్తె సంధ్య వివాహ వేడుకకు గురువారం సత్తుపల్లి ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య హాజరై ఆశీర్వదించారు. అలాగే తిరునగరి శ్రీహరి పద్మావతి దంపతుల కుమార్తె పావణి వివాహ వేడుకకు హాజరై ఎమ్మెల్యే సండ్ర ఆశీర్వదించారు. అదే విధంగా పట్టణానికి చెందిన ఆవుల రాంబాబు,లక్ష్మీ దంతపతుల కుమారుడు చక్రి వివాహ వేడుకకు హాజరై నూతన వరుడిని ఆశీర్వదించారు. ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య వెంట మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్, జెడ్పిటిసి కూసంపూడి రామారావు, వార్డు కౌన్సిలర్ వీరపనేని రాధిక బాబి, దాడి రఘు, పుచ్చ వెంకటేశ్వరరావు, అక్షింతల చంటి, వెదుల్ల నాగు, సలీమ్‌పాషా, చెన్నా చారి తదితరులున్నారు.

## ధ్వజస్తంభ ప్రతిష్టామహోత్సవంలో ఎమ్మెల్యే సండ్ర

*సత్తుపల్లి, మే 11, ప్రభాతవార్త:*



సత్తుపల్లి మండల, రుద్రాక్షపల్లి గ్రామంలో శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ, ధ్వజారోహణ ప్రతిష్టోత్సవ కార్యక్రమం అత్యంత వైభవోపేతంగా, శాస్త్రముక్తంగా నిర్వహించారు. వేధ పండితులచేత శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గురువారం స్వామివారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే సండ్ర వెంటక వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్యను ఆలయ కమిటీ సభ్యులు ఘనస్వాగతం పలికి శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కొత్తూరు ఉమా మహేశ్వర రావు, ఆత్మ చైర్మన్ వనమా వాసు, మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు యాగంటి శ్రీనివాసరావు, సత్తుపల్లి మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహష్, మాజీ ఆత్మ చర్మన్ శీలపురెడ్డి హరికృష్ణారెడ్డి, మండల బీఆర్ఎస్ నాయకులు దొడ్డా శంకర్‌రావు, దాసరి ప్రసాద్ రెడ్డి, దాసరి ప్రభాకర్‌రెడ్డి, దాసరి శ్రీధర్‌రెడ్డి, గుత్తా అలీ, ముత్తారెడ్డి, పాల్గొన్నారు.

## కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

*తల్లాడ, మే 11, ప్రభాతవార్త*



జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో గురువారం స్థానిక ఎంపిడిఓ బి. రవీంద్రారెడ్డికు వినతిపత్రం సమర్పించారు. అయినాల రామలింగేశ్వరరావు మాట్లాడుతూ జూనియర్ పంచాయితీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం ప్రభుత్వం కృషిచేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో శీలం సత్యనారాయణరెడ్డి, నల్లమోతు మోహన్‌రావు, మన్నేపల్లి రామారావు, షేక్ మస్తాన్, మన్నేపల్లి అర్జున్‌రావు, జనార్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

*అర్వపల్లి 11 ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఎంపిపి మన్నె రేణుక లక్ష్మీనర్సయ్య యాదవ్ కోరారు. గురువారం మండల పరిధిలోని వేల్పుచర్ల గ్రామంలో రెండో విడత కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి బొడ్డు భద్రమ్మ రామలింగయ్య, సర్పంచ్ కరుణాకర్, ఉప సర్పంచ్ మల్యాల రాంబాబు, మార్కెట్ డైరెక్టర్ నరేష్, డాక్టర్ మణిరత్నం, సిహెచ్ఓ చరణ్ నాయక్, ఆప్తో మెట్రీషియన్ వేణు, వార్డు సభ్యులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# నష్టపోయిన రైతులకు పరిహారం చెల్లించాలి

*అర్వపల్లి 11 ప్రభాతవార్త*

ఆకాల వర్షాల వల్ల పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని సీనియర్ కాంగ్రెస్ నాయకులు రత్నం సంతోష్ కోరారు. తడిసిన ధాన్యం కొనుగోలు చేయాలని, ఐకెపి సెంటర్లలో పోసిన ధాన్యాన్ని వెంటనే కొనాలని కోరారు. ఐకెపి సెంటర్లలో తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ఐకెపి సెంటర్‌లో జరిగే అక్రమాలపై కాంగ్రెస్ పార్టీ పోరాడుతుందని రైతుల పక్షాన నిలబడి రైతులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటుందని ఒక ప్రకటనలో తెలిపారు.

# గుండు నరేష్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపిటిసి

*నాగారం 11 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామానికి చెందిన గుండు నరేష్ అనారోగ్యంతో ఇటీవల మృతి చెందగా తుంగతుర్తి శాసన సభ్యులు గాదరి కిషోర్‌కుమార్ ఆదేశానుసారం వర్ధమానుకోట ఎంపిటిసి-2 వడ్డే పరశురాములు గురువారం మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు రూ.10,000 ఆర్థికసాయం అందజేసి మృతుని కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తిరుమలగిరి మార్కెట్ వైస్ చైర్మెన్ యారాల రాంరెడ్డి, ఉప సర్పంచ్ ఈదుల కిరణ్‌కుమార్, బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు బండగోర్ల ఎల్లయ్య, బిఆర్ఎస్ నాయకులు ఈదుల అరుణ్‌కుమార్, గుండు శ్రీను, యాదగిరి, రాంమూర్తి, జలందర్, నర్సయ్య, లింగమల్లు, మల్లయ్య, భిక్షం తదితరులు పాల్గొన్నారు.

# సాయిబాబా గుడిలో అన్నదాన కార్యక్రమం

*తిరుమలగిరి 11 ప్రభాతవార్త*



తిరుమలగిరి మున్సిపాల్టీ కేంద్రంలోని తిరుమలహిల్స్‌లోని సాయిబాబా గుడిలో ఇమ్మడి సోమనర్సయ్య ఉమారాణి పెళ్లిరోజు సందర్భంగా లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు జలగం రామచంద్రన్‌గౌడ్, కార్యదర్శి అయిత శ్రీనివాస్, కోశాదికారి సురేష్‌కుమార్, మంద పద్మారెడ్డి, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# ౨ కార్యదర్శుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



*నేలకొండపల్లి, మే 11 ప్రభాతవార్త:*

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని, ప్రభుత్వ బెదిరింపు చర్యలు ఉపసంహరించుకోవాలని

నేలకొండపల్లి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి డిమాండ్ చేసారు. గురువారం నేలకొండపల్లి మండల పరిషత్ కార్యాలయం నందు స్దానిక ఎంపిడివో కే.జమలారెడ్డికి మండల సిపిఎం కార్యదర్శి కేవి రామిరెడ్డి ఆధ్వర్యంలో సిపిఎం ప్రతినిధి బృందం వినతిపత్రం అందచేసారు. ఈ సందర్బంగా కేవి రామిరెడ్డి మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను వెంటనే రెగ్యులర్ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేయాలని, ఔట్‌సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు అందరికి జేపిఎస్‌లుగా ప్రమోట్ చేస్తూ, పని చేసిన కాలానికి ప్రొబేషన్ పిరియడ్‌లో భాగంగా పరిగణించి వారిని రెగ్యులర్ చేయాలని, అర్హులైన సీనియర్ పంచాయతీ కార్యదర్శులకు ప్రమోషన్‌లు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఎం నాయకులు ఏటుకూరి రామారావు, పగిడికత్తుల నాగేశ్వరరావు, ముక్తవరపు రత్నకిశోర్, తెల్లమేకల శేషుబాబు, పి.నవీన్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం, నిరవధిక సమ్మె ధీక్షలు చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సిపిఎం ప్రతినిధి బృందం తమ మద్దతును, సంఘీభావంను తెలిపారు.

# ట్యూషన్ మాస్టర్ బత్తినికి ఘన సన్మానం



*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల, జాస్తిపల్లి గ్రామాల్లో 10వ,తరగతి విద్యార్ధులకు ఉదయం, సాయంత్రం ట్యూషన్ ఏర్పాటు చేసి గణితం, సైన్సు సబ్జెక్టులలో అత్యధిక మార్కులు రావడానికి కృషి చేసిన బత్తిని శ్రీనివాసరావును పూలమాలలు, శాలువాలతో గురువారం ఘనంగా సత్కరించారు. ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ, పీఏసీఎస్ అధ్యక్షులు తీర్థాల చిదంబరరావు, విద్యా కమిటీ చైర్మన్ శైలజలు సన్మానించి కృషి,పట్టుదలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, గ్రామపెద్దలు దేవెండ్ల రామకృష్ణ,వరికొల్లు సైదులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యలో ప్రైవేటీకరణపై సెమినార్

*కామేపల్లి, మే 11 ప్రభాతవార్త:*



టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఖమ్మం జిల్లా పరిషత్‌లో నిర్వహిస్తున్న సెమినార్‌ను విజయవంతం చేయాలని మండల టీపీటీఎఫ్ అధ్యక్షులు జి.విద్యా సాగర్, ప్రధాన కార్యదర్శి మున్వర్‌లు గురువారం కోరారు. విద్యలో ప్రైవేటీకరణ,ప్రైవేటీకరణలో విద్య అనే అంశంపై ఎన్సీఆర్టీ బోపాల్ ప్రొఫెసర్ బుర్ర రమేష్ బాబు సెమినార్‌లో ప్రసంగిస్తారని తెలిపారు. ఉపాధ్యాయులు, విద్యారంగ అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొని సెమినార్‌ను విజయవంతం చేయాలని వారు కోరారు.

# మండల స్థాయిలో ద్వితీయ ర్యాంకు సాధించిన మాంటిసోరి విద్యార్థులు

*రాజాపేట ప్రభాతవార్త:*

మండల కేంద్రంలోని మాంటిసోరి ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో ముగ్గురు విద్యార్థులు ఎస్ఎస్‌సి 2022-23 విద్యా సంవత్సరంలో మండల స్థాయిలో రెండవ ర్యాంకు దక్కించుకున్నారు. పాఠశాల నుండి మొత్తం 34 మంది ఎస్ఎస్‌సి పరీక్షలకు హాజరు కాగా 14 మంది బాలికలలో పూర్తి విద్యార్థినిలు ఉత్తీర్ణులు అయ్యారు. 20 మంది బాలురు పరీక్షల హాజరుకాగా 13 మంది ఉత్తీర్ణులయ్యారు. కాగా మండంలో మొత్తం 422 మంది విద్యార్థులు 15 పాఠశాలల నుండి హాజరుకాగా ద్వితీయ స్థానంలో మండల స్థాయిలో మాంటిసోరి పాఠశాలకు చెందిన ఏకంగా ముగ్గురు పెంట శ్రావణి, చలివేదుల అమృత హాసిని, ఏక్కలదేవి భువనేష్ బట్‌లు 9.7 జీపీఏ సాధించి రెండవ ర్యాంకు పొందారు.





# వధూవరులను ఆశీర్వదించిన మంత్రి పువ్వాడ



*ముదిగొండ, మే 11, ప్రభాతవార్త :*

ముదిగొండ మండల మాజీ బీఆర్ఎస్ అధ్యక్షులు మీగడ శ్రీనివాస్ యాదవ్ కుమారుడు వివాహనికి రాఊష రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్, మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, జడ్పీ చైర్మన్ లింగాల కమల్‌రాజు, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణంలు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ వివాహ మహోత్సవానికి ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ముదిగింద సొసైటీ చైర్మన్ తుఫాకుల యలగొండ స్వామి, పోట్ల వెంకటప్రసాద్, పచ్చ సీతారామయ్య, బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# మండల స్దాయి క్రీడలు



*ముదిగొండ, మే 11, ప్రభాతవార్త :*

ముదిగొండ మండలంలోని మండల స్దాయి సీఎం కప్ క్రీడలను ఈ నెల 15 నుంచి 17వరకు ముదిగొండ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో క్రీడా పోటీలు నిర్వహించడం జరుగుతోందని ఎంపీడీవో శ్రీనివాస్ తెలిపారు. మండల స్దాయిలో ఖో ఖో ( పురుషులు, స్త్రీలు), కబడ్డి (పురుషులు, స్త్రీలు) వాలీబాల్ (స్త్రీలు, పురుషులు),. అంథ్లెటిక్స్ (100మీటర్లు, 400మీటర్ల పరుగు పొందెం) నిర్వహిస్తారని, ఈ క్రీవల నిర్వహణకు మండల స్దాయిలో ఒక కమిటీ ఏర్పాటు చేసినటగ్లు కమిటీ చైర్మన్‌గా ఎంపీపీ సామినేని హరిప్రసాద్, ఎంపీడీవో నెంబర్ కన్వీనర్, ఎమ్మార్వో నెంబర్, ఎంఈవో నెంబర్, ఎస్సై నెంబర్, జడ్పీటీసీ నెంబర్, పీడీ నెంబర్, పైన తెలిపిన క్రీడల్లో పాల్గొన్న క్రీడాకారులు పైన పరిమితి 15 సంవత్సరాలు నుండి 36సంవత్సరాల వారు మాత్రమే అర్హులు ప్రతి గ్రామ పంచాయితీ కి రెండు జట్టులకు మించకుండా వారి యొక్క జట్టు వివరాలు.... ఆధార్ కార్డు జిరాక్స్ పత్రాలతో ఈ నెల 13 సాయంత్రం 4గంటలలోపు మండల పరిషత్ కార్యాలయంలో సమర్పించాలని వారు కోరారు. ఆసక్తి గల యువత ప్రభుత్వం ఆధ్వర్యంలో నిర్వహించే క్రీడా పోటీల్లో పాల్గొనాలని ఎంపీపీ సామినేని హరిప్రసాద్ యువతను కోరారు.

# విధుల్లో చేరిన నలుగురు కార్యదర్శులు

*తిరుమలాయపాలెం, మే 11, ప్రభాతవార్త :*

పంచాయితీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, జూనియర్ పంచాయితీ కార్యదర్శులకు విధుల్లో చేరి సమస్యలను విన్నవించాలని చెప్పగా కొంత మంది కార్యదర్శులు విధుల్లో చేరారు. మండలంలోని మేడిదపల్లి పంచాయితీ కార్యదర్శి సాలే ఉపేందర్, కాకరవాయి ప్రసన్నకుమార్ విధుల్లో చేరి గ్రామ పంచాయితీలో పనుల్లో నిమగ్నమైయ్యారు. ఇంకా 24మంది జూనియర్ పంచాయితీ కార్యదర్శులు సమ్మెలో ఉన్నారు. కానీ ప్రభుత్వం సమ్మెలో ఉన్న కార్యదర్శులకు డెడ్ లైన్ ప్రకటించగా అయినా సమ్మెలో ఉండటం చర్చగా మారింది. జూనియర్ పంచాయితీ కార్యదర్శులను ప్రభుత్వం సుమారు 4సంవత్సరాలు క్రితం రాత పరీక్ష నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధించిన వారిని ప్రభుత్వం జూనియర్ పంచాయితీ కార్యదర్శులు నియమించింది. జూనియర్ పంచాయితీ కార్యదర్శులు విధుల్లో చేరిప్పటి నుండి రెగ్యులర్ చేయాలని డిమాండ్ ఉంది. తమ డిమాండ్లను ( ప్రభుత్వం సానుకూలంగా స్పందించలేదని సమ్మె ద్వారా సాధించేది ఏమి లేదని కొంత మంది కార్యదర్శులు అభిప్రాయ పడుతున్నారు.

# మండల, జిల్లా స్థాయిలో సీఎం కప్ పోటీలకు ఏర్పాట్లు

**- కలెక్టర్ దురిశెట్టి అనుదీప్**



**కొత్తగూడెం, మే 11 - ప్రభాతవార్త:** రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు సీఎం కప్ టోర్నమెంట్ మండల, జిల్లా, రాష్ట్ర స్థాయిలో 15 నుంచి 36 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులకు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయడం జరుగుతుందని కలెక్టర్ అనుదీప్ తెలిపారు. మండల సానతయిలో మే 15 నుంచి 17వ తేదీ వరకు నిర్వహించే ఐదు క్రీడలు అథ్లెటిక్స్, కబడ్డీ, ఫుట్‌బాల్, ఖోఖో, వాలీబాల్ పోటీల్లో 15 నుంచి 36 ఏళ్ల వయస్సు కలిగిన యువతీ, యువకులు పాల్గొనవచ్చని అన్నారు. మండల కమిటీలలో ఎంపీపీ చైర్మన్‌గా, జెడ్పీటీసీ, ఎంపీడీవో, తహసీల్దార్, ఎంఈవో, గెజిటెడ్ ప్రధాన ఉపాధ్యాయుడు, ఎస్‌ఐ, పీఈటీలు సభ్యులుగా ఉంటారన్నారు. ఈ కమిటీ ఆధ్వర్యంలో మండల స్థాయిలో మొదటి స్థానంలో ఎంపికైన జట్లు జిల్లాస్థాయి క్రీడల్లో పాల్గొంటాయని తెలిపారు. మండల స్థాయిలో ఎంపికైన క్రీడాకారులకు మెరిట్ సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. జిల్లాస్థాయిలో మే 22 నుంచి 24వ తేదీ వరకు నిర్వహించే పోటీల్లో బ్యాడ్మింటన్, బాస్కెట్ బాల్, బాక్సింగ్, హ్యాండ్ బాల్, స్విమ్మింగ్, రెజ్లింగ్‌లతో పాటు మండల స్థాయిలో నిర్వహించే 5 క్రీడలను కలుపుకొని మొత్తం 11 క్రీడల్లో పోటీల్లో నిర్వహిస్తారన్నారు. ఈ కమిటీలో కలెక్టర్ చైర్మన్‌గా, జిల్లా ఎస్పీ వైస్ చైర్మన్‌గా, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కో వైస్ చైర్మన్, డీవైఎస్‌వో కన్వీనర్, జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షుడు లేదా కార్యదర్శి డీఈవో, పరిశ్రమల శాఖ జీఎం, మున్సిపల్ కమిషనర్ సభ్యులుగా ఉంటారని అన్నారు. రాష్ట్రస్థాయిలో వ్యక్తిగత విజేతలకు ప్రథమ బహుమతి కింద రూ. 20వ వేలు, ద్వితీయ బహుమతిగా రూ.15 వేలు, తృతీయ బహుమతిగా రూ.10 వేలు నగదు రూపంలో, టీం రూపంలో గెలుపొందిన వారికి ప్రథమ బహుమతి రూ. లక్ష, ద్వితీయ బహుమతిగా రూ.75 వేలు, తృతీయ బహుమతిగా రూ.50 వేలు నగదు రూపంతో పాటు సీఎం కప్‌ని అందజేస్తారని, అర్హత, ఆసక్తి ఉన్న క్రీడాకారులు పాల్గొని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

## నేడు ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన

**ఖమ్మం, మే 11, ప్రభాతవార్త:** ప్రధాన మంత్రి సూక్ష్మ ఆహార ఉత్పత్తి పథకం - తయారి సంస్థల క్రమబద్ధీకరణ క్రింద జిల్లా పరిశ్రమల కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం 9. గంటల నుండి సాయంత్రం 4. గంటల వరకు భక్తరామదాసు కళాక్షేత్రం, పాత బస్ స్టేషన్ దగ్గర ఖమ్మంలో ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీ ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు జిల్లా పరిశ్రమల కేంద్రం మనేజర్ అజయ్ కుమార్ గురువారం ఒక ప్రకటపలో తెలిపారు. ఈ కార్యక్రమానికి అష్టలక్ష్మి ఎంటర్ ప్రైజెస్, కార్తికేయ ఎంటర్ ప్రైజెస్, బెస్ట్ ఇంజనీర్ సంస్థల ద్వారా రోస్టర్ ఆయిల్ ఎక్సపెల్లర్, పల్వరైజర్, దాల్‌మిల్, ఇండియన్ స్నాక్స్ మేకింగ్, ఎక్విస్మెంట్ అన్ని రకాల ఫుడ్ ప్రాసెసింగ్ మిషనరీలను ప్రదర్శింప చేయబ డతాయని తెలిపారు. వ్యవసాయ ఆధారిత ప్రాంతమైన ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్లను నెలకొల్పేందుకు అనేక అవకాశాలు ఉన్నాయని, వ్యవసాయ ఆధారిత యూనిట్లను నెలకొల్పేం దుకు ఔత్సాహికులు ముందుకు రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఉత్సాహ వంతులకు ఈ రోజునే స్పాట్ రిజిస్ట్రేషన్ చేయబడునని తెలిపారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలు, నిరుద్యోగ యవత, రైతులు, స్వయం సహాయక సంఘాల మహిళలు ఈ కార్యక్రమంలో పాల్గొని ఈ అవకాశాన్ని సధ్వినియోగం చేసుకోవాలని జనరల్ మేనేజర్ అజయ్ కుమార్ కోరారు.

## సీపీఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు స్వార్థ ప్రయోజనాల కోసమే సభ్యులను బలి చేస్తున్నారు

**- జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్**



**కొత్తగూడెం క్రైం, మే 11 - ప్రభాతవార్త:** నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీకి చెందిన అగ్ర నాయకులు తమ కుటుంబాల కోసం, స్వార్ధ ప్రయోజనాల కోసం విలాసవంతమైన జీవితాలను గడపటం కోసం అమాయకులైన కింది స్థాయి నాయకులను, దళ సభ్యులను చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు వాడుకుంటున్నారని ఎస్పీ వినీత్ ఒక ప్రకటనలో వెల్లడించారు. సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లో నివసిస్తున్న అమాయకపు ఆదివాసీ యువతీ యువకులను బలవంతంగా పార్టీలోకి చేర్చుకొని వారి చేతికి తుపాకులు, పేలుడు సామాగ్రి ఇచ్చి పోలీసులపై దాడి చేయడానికి పంపుతూ వారికి జీవితాలే లేకుండా చేస్తున్నారు. కాంట్రాక్టర్లు , రైతులు, నాయకులను బెదిరిస్తూ అమాయకులైన కింది స్థాయి కేడర్‌తో డబ్బులు వసూలు చేయిస్తున్నారు. సరిహద్దు ఏజెన్సీ గ్రామాల్లోని యువతను చదువుకోనీయకుండా వ్యవసాయం చేయనీయకుండా బలవంతంగా వారిచేతికి తుపాకులను ఇచ్చి వారి జీవితాలను నాశనం చేస్తున్నారు. మావోయిస్టు పార్టీ అగ్రనాయకులు తమ స్వార్థప్రయోజనాల కోసం పన్నిన కుట్రను గ్రహించని కిందిస్థాయి అమాయక దళ నాయకులు, సభ్యులు ప్రభుత్వాలు చేపడుతున్న అభివృద్ధి పనులను అడ్డుకుంటున్నారు. అమాయకులైన రైతులను చంపడం, ఆదివాసీలు సంచరించే ప్రదేశాల్లో బాంబులు పెట్టి మూగజీవాలను బలితీసుకోవడం, కాంట్రాక్టర్లను బెదిరించడం, ఇన్ఫార్మర్ల నెపంతో తమ ఆదివాసీలను చంపడం, కర్తవ్యంలో భాగంగా విధులు నిర్వహిస్తున్న పోలీసులపై దాడులు చేయడం లాంటి చట్ట వ్యతిరేక పనులకు పాల్పడుతున్నారు. ఇందులో భాగంగానే ఇటీవల దంతేవాడలో డీఆర్‌జీ పోలీసులపై దాడికి పాల్పడి అమాయకులైన 13 మంది ఆదివాసీల ప్రాణాలను బలిగొన్నారు. ఏజెన్సీ ప్రాంతాలు అభివృద్ధి చెందితే తమకు మనుగడ ఉండదని అమాయకులైన ఆదివాసీలకు మాయమాటలు మావోయిస్టు పార్టీ నాయకులు తమ పబ్బం గడుపుకుంటున్నారు. ఇప్పటికైనా నిషేదిత సీపీఐ మావోయిస్టు పార్టీ అగ్రనాయకుల కుట్రను గమనించి కిందిస్థాయి నాయకులు, దళ సభ్యులు లొంగిపోయి తమ కుటుంబాలతో కలిసి జీవించడానికి జనజీవన స్రవంతిలో కలవాలని విజ్ఞపినత చేస్తున్నాము. లొంగిపోయిన వారికి ప్రభుత్వం నుంచి అందాల్సిన అన్ని రకాల ప్రతిఫలాలను అందేలా జిల్లా పోలీసుశాఖ కృషి చేస్తుంది.

## కన్నులపండువగా రామయ్య కళ్యాణం

**భద్రాచలంకల్చరల్ ప్రభాతవార్త :** భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానంలో భద్రాద్రి రామయ్య కళ్యాణం కన్నులపండువగా సాగింది. ఉదయమే పవిత్ర గోదావరి నది నుండి జలాలను మేలతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ ప్రధాన ఆలయానికి తీసుకున వచ్చి స్వామి వారి మూలవరులకు అభిషేకం నిర్వహించారు. ప్రత్యేక పూజలు అనంతరం స్వామివారి కళ్యాణ మూర్తులను బేడా మండపానికి భక్తుల జయజయ ధ్వానాల నడుమ తీసుకుని వచ్చారు. ముందుగా భద్రాద్రి దివ్యక్షేత్ర మహత్యాన్ని భక్తులకు అర్చక స్వాములు తెలిపిన అనంతరం కళ్యాణ తంతు ప్రారంభించారు. ఈ సందర్భంగా తొలుత విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవాచన జరిపి కళ్యాణ తంతును కన్నుల పండువగా నిర్వహించారు. అనేక మంది దంపతులు ఈ కళ్యాణంలో పాల్గొని తరించారు. కళ్యాణం అనంతరం భక్తులకు స్వామి వారి నూతన వస్త్రాలు, అక్షతలు, ప్రసాదం వితరణగావించారు.





## మంత్రి పువ్వాడ విస్తృత పర్యటన

**-పలు వివాహ వేడుకలు, గృహ ప్రవేశాలకు హాజరు**

**-నూతన దంపతులకు ఆశీర్వాదాలు**

**ఖమ్మం కార్పొరేషన్ ప్రభాతవార్త:** గురువారం ఖమ్మంలో రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా పలు శుభకార్యాలయాలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఇండో ఖాతార్ మాజీ ఎమ్మెల్యే బానోత్ మధన్ లాల్ తనయుడు మృగేందర్ ఐఏఎస్, శ్వేత్ సుమన్ ఐఏఎస్‌ల వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. గణేష్ గార్డెన్స్ నందు జరిగిన భూక్యా మల్సూర్ నాయక్ కుమార్తె ప్రీతి, వెంకన్నల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. రేగులచలక గ్రామంలో మద్దెల వెంకటేశ్వర్లు కుమారుడు విజయ్‌భాస్కర్, వెంకట నీలిమల వివాహానికి హాజరై నూతన దంపతులను ఆశీర్వదించారు. పండితాపురం గ్రామం శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ నందు జరిగిన చల్లా బాబు కుమారుడు శ్రీనివాస్ లోకేశ్వరిల వివాహానికి హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఖమ్మం నగరం 2వ డివిజన్ పండితాపురంలో నూతనంగా నిర్మించిన టీఆర్ఎస్ నాయకుడు గోపి రాజేందర్ నూతన గృహప్రవేశానికి హాజరై వారి కుటుంబానికి శుభాకాంక్షలు తెలియజేశారు. ఖమ్మం జీఎస్ఆర్ శబరి ఫంక్షన్ హాల్‌లో జరిగిన పాలకుర్తి నాగ మల్లిక, చైతన్యల వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ముదిగొండ మండలం వెంకటాపురం గ్రామంలోని ఆర్‌కే గార్డెన్స్ నందు జరిగిన టీఆర్ఎస్ మండల నాయకుడు మీగడ శ్రీనివాస్ కుమారుడు రాణా ప్రతాప్, జ్యోతిల వివాహానికి హాజరై దంపతులను ఆశీర్వదించారు. వారి వెంట జెడ్పి చైర్మన్ లింగాల కమల్‌రాజ్, మేయర్ పునుకొల్లు నీరజ, సుడా చైర్మన్ విజయ్‌కుమార్, ఏఎంసీ చైర్మన్ శ్వేత తదితరులు పాల్గొన్నారు.

## మెగా జాబ్ మేళాను నిరుద్యోగ యువకులు సద్వినియోగం చేసుకోండి

**-పోలీస్ కమినర్ విష్ణు ఎస్ వారియర్**



**ఖమ్మంక్రైం, ప్రభాతవార్త:** పలు ప్రైవేట్, కార్పొరేట్ కంపెనీ రంగంలో ఉపాధి, ఉద్యోగ అవకాశాలను కల్పించేందుకు ఈ నెల 21వ తేదీన నగరంలోని ఎస్ బిఐటీ ఇం జనీరింగ్ కాలేజ్ ఆవరణలో మెగా జాబ్ మేళా నిర్వహించనున్నట్లు పోలీస్ కమీషనర్ విష్ణు ఎస్ వారియర్ తెలిపారు. ఈ జాబ్ మేలాకు సంబంధించిన పోస్టర్లను పోలీస్ కమిషనర్ గురువారం ఆవిష్కరించారు. పోలీస్ కమిషనర్ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పోలీస్ కమీషనర్ మాట్లాడుతూ.. వంద వరకు ప్రైవేటు, కార్పొరేట్ కంపెనీలు రానున్న ఈ జాబ్ మేళాల ద్వారా సుమారు నాలుగు వేల మంది నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఉత్సాహ వంతులైన యువత జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని పోలీస్ కమీషనర్ పిలుపునిచ్చారు. అర్హులైన వారు వారి పూర్తి వివరాలు స్థానిక పోలీస్ స్టేషన్‌లలో ఈనెల 18వ తేదీలోపు స్వయంగా సమర్పించాలని సూచించారు. దీనికి సంబంధించిన దరఖాస్తు కూడా ఆయా పోలీస్ స్టేషన్‌లలో అందుబాటులో ఉంటాయని తెలిపారు. జాబ్ మేళా అనం తరం ఉద్యోగాల నియామక వివరాలు తెలియజేయ బడుతుందని అన్నారు. నిరుద్యోగ యువతీ యువకులను ప్రోత్సహిం చాలనే ఉద్దేశ్యం తో పోలీస్ శాఖ ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలసిందిగా పోలీస్ కమిషనర్ పిలుపునిచ్చారు. అనేక కంపెనీలు వస్తున్నందున కనీసం 10 రిసమ్ ఫైల్స్ తయారు చేసుకుని రాగలరని అభ్యర్థులకు సూచన ఇచ్చారు. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ సుభాష్ చంద్రబోస్, సీసీ ఆర్బీ ఏసీపీ వెంకటస్వామి, సిఐ తుమ్మ గోపి, చందం (హెచ్‌ఆర్) పాల్గొన్నారు. వివరాల కోసం సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్లు ఆర్ సీటీసీ తిరుపతి 8712659238, ఆర్ఐ అడ్మిన్ రవి 8712659234, ఆర్ఎస్ఐ సతీష్ 9866919343, హెచ్‌ఆర్ చందర్ 9000937805లను సంప్రదించాలని తెలియజేశారు.